6లో




జూన్‌లో బ్యాంకులకు
12 రోజులు సెలవులు

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
# జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -81 శనివారం 31 మే 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts

# పురస్కారాల పండుగ

## 2014-23 కాలానికిగద్దర్ అవార్డులను ప్రకటించిన కమిటీ

- ప్రజాకవి కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డు
- బాలకృష్ణకు ఎన్‌టిఆర్ జాతీయ పురస్కారం
- మణిరత్నానికి పైడి జయరాజ్ అవార్డు
- అట్లూరి పూర్ణచందర్‌రావుకు నాగిరెడ్డిచక్రపాణిఅవార్డు
- సుకుమార్‌కు బిఎన్‌రెడ్డి పురస్కారం
- విజయ్‌దేవరకొండకు కాంతారావు అవార్డు
- రాజమౌళిబాహుబలి2, ఆర్‌ఆర్‌ఆర్‌లు ఉత్తమ చిత్రాలుగాఎంపిక



హైదరాబాద్:**మే 29(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గద్దర్ అవార్డులను 2024 ఏడాదిగాను గురువారం ప్రకటించిన విషయం తెలిసిందే. శుక్రవారం 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాలకు గద్దర్ అవార్డులను ప్రకటించారు. ఏడాదికి మూడు చొప్పున ఉత్తమ చిత్రాలను అవార్డులకు ఎంపికచేశారు. ఈ మేరకు సినీ నటుడు, జ్యూరీ ఛైర్మన్ మురళీమోహన్ మీడియా సమావేశాన్ని ఏర్పాటుచేసి చిత్రాల పేర్లను తెలియజేశారు. ఎఫ్‌డిసి ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజుతో కలిసి ఆయన గద్దర్ అవార్డులను ప్రకటించారు. 2014 జూన్ 2 తర్వాత సెన్సార్ అయిన సినిమాల నుంచి డిసెంబర్ 2023 వరకు వచ్చిన చిత్రాలను పరిగణనలోకి తీసుకున్నట్లు మురళీ మోహన్ వెల్లడించారు. వాటితో పాటు స్పెషల్ జ్యూరీ అవార్డు, ఆరు ప్రత్యేక అవార్డులు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంలో ఇచ్చిన ఎన్టీఆర్ జాతీయ అవార్డు, రఘుపతి వెంకయ్య, బి.ఎన్. రెడ్డి, నాగిరెడ్డి- %-% చక్రపాణి అవార్డులతో పాటు అదనంగా పైడి జయరాజ్, కాంతారావు పేర్లతోనూ అవార్డులను మీడియా సమక్షంలో జ్యూరీ చైర్మన్ మురళీ మోహన్ ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రజాకవి కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డు, నందమూరి బాలకృష్ణకు ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు, దర్శకుడు మణిరత్నంకు పైడి జయరాజ్ ఫిల్మ్ అవార్డు, దర్శకుడు సుకుమార్‌కు బీఎన్‌రెడ్డి ఫిల్మ్ అవార్డు, నిర్మాత అట్లూరి పూర్ణచంద్రరావుకు నాగిరెడ్డి %-% చక్రపాణి ఫిల్మ్ అవార్డు, నటుడు విజయ్ దేవరకొండకు కాంతారావు ఫిల్మ్ అవార్డు, రచయిత యండమూరి వీరేంద్రనాథ్‌కు రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డును ప్రకటించారు. ఇదిలాఉండగా 2014 నుంచి 2023 వరకు ప్రకటించిన ప్రథమ ఉత్తమ చిత్రాల్లో అనుష్క నటించిన రుద్రమదేవి, రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బాహుబలి 2, ఆర్‌ఆర్‌ఆర్, అలనాటి ఉత్తమ నటి సావిత్రి జీవితంపై తెరకెక్కిన మహానటి, మహేష్‌బాబు నటించిన మహర్షి, అల్లు అర్జున్ హీరోగా చేసిన అల వైకుంఠపురంలో, తెలంగాణ నేపథ్యంలో రూపుదిద్దుకున్న బలగం వంటి బ్లాక్‌బస్టర్ మూవీస్ ఉన్నాయి. ఈ జాబితాలో నిలిచిన చిత్రాలు తెలుగు సినీ పరిశ్రమలో వచ్చిన అత్యుత్తమ సృజనాత్మకతకు, సాంకేతిక విలువలకు అద్దం పడుతున్నాయి. ఇక తెలుగు సినిమాలకు వివిధ విభాగాలలో 2024 గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడం పట్ల తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సంతోషం వ్యక్తం చేసింది.

# బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు



- వందల మైళ్లు చొరబడి ఉగ్రస్థావరాలపై దాడి
- స్వదేశీ తయారీ ఆయుధాలతోనే బుద్ది చెప్పాం
- మన సాయుధ సంపత్తి సత్తాను గుర్తించిన ప్రపంచం
- ఆపరేషన్ సిందూర్ ముగియలేదు
- కాన్పూర్ సభలో ప్రధాని మోడీ ప్రసంగం

కాన్పూర్,,**మే 29(జర్నలిస్ట్ వార్త):** ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ ఆయుధ శక్తికి యావత్ ప్రపంచం కళ్లారా చూసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను మన క్షిపణి వ్యవస్థలు ధ్వంసం చేశాయన్నారు. బ్రహ్మోస్ క్షిపణులు.. శత్రువులకు నిద్రలేని రాత్రులు మిగిల్చాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బ్రహ్మోస్ క్షిపణులు మన దేశ శత్రువులకు నిద్ర లేకుండా చేశాయని ప్రధాని మోడీ అన్నారు.మిగతాది 2లో...

# కాళేశ్వరం ప్రపంచ అద్భుతాల్లో ఒకటి



- బిఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు
- లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు
- తొమ్మిదేళ్ల తెలంగాణ విజయంపై కెటిఆర్

2లో.

# ప్రపంచ సుందరి ఎవరో ?

- నేడే మిస్ వరల్డ్ 2025 గ్రాండ్ ఫైనల్
- హైదరాబాద్ హైటెక్స్‌లో భారీ ఏర్పాట్లు
- 150 దేశాల్లో పోటీల లైవ్ టెలికాస్ట్
- మిస్ వరల్డ్ విజేతకు రూ.8.5 కోట్ల ప్రైజ్‌మనీ
- హాజరు కానున్న సిఎం రేవంత్,
- గ్రాండ్ ఫినాలేకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



హైదరాబాద్:,**మే 29(జర్నలిస్ట్ వార్త):** హైదరాబాద్ వేదికగా జరుగుతున్న 72వ మిస్ వరల్డ్ 2025 పోటీలు కీలక దశకు చేరుకున్నాయి. ఈ నెల 31 శనివారం సాయంత్రం ఆరున్నర గంటల నుంచి మిస్ వరల్డ్ గ్రాండ్ ఫైనల్ వేడుక హైటెక్స్‌లో నిర్వహించేందుకు అటు మిస్ వరల్డ్ నిర్వాహకులు, మిగతాది 2లో...

# పోలవరం బ్యాక్ వాటర్‌పై జాయింట్ సర్వే



హైదరాబాద్:,**మే 29(జర్నలిస్ట్ వార్త):** ఏపిలోని పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ వల్ల తెలంగాణలోని ఆరు వాగుల పరిధిలో ఎదురయ్యే సమస్యలపై సమగ్ర అధ్యయనం చేయాలని కేంద్ర జలసంఘం (సిడబ్ల్యూసి) సానుకూలంగా స్పం దించింది. పోలవరంపై తెలంగాణ ప్రభుత్వం లేవనెత్తుతున్న అభ్యంతరాలమిగతాది 2లో...

# టీచర్ల సర్దుబాటుకు సర్కార్ గ్రీన్‌సిగ్నల్



హైదరాబాద్:**మే 29(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను తాత్కాలిక పద్దతి లో సర్దుబాటు చేసేందుకు ప్రభు త్వం అనుమతి ఇచ్చింది. పాఠశాల ల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు చేసుకునేందుకు అనుమతిస్తూ పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారు. అదనంగా ఉన్న ఉపాధ్యాయులను అవసరమైన పాఠశాలలకు బదిలీ చేసేందుకు జిల్లా కలెక్టర్లకు అధికారం ఇస్తున్నట్టు ఉత్తర్వు ల్లో పేర్కొన్నారు. కలెక్టర్లు జిల్లా విద్యాశాఖ అధికారులతో కలిసి ఈ ప్రక్రియను నిర్వహించనున్నారు. ఈ సర్దుబాటు ప్రక్రియను ఉపాధ్యాయులు పనిచేస్తున్న జిల్లాల్లో మాత్రమే నిర్వహించేలా విద్యాశాఖ అనుమతించింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయా పాఠశాలల్లో అదనంగా ఉన్న ఉపాధ్యాయులను గుర్తించి, సమీపంగా ఉన్న అవసరమైన పాఠశాలలకు బదిలీ చేయనున్నా రు. గిరిజన ప్రాంతాల ఉపాధ్యాయులు ఆ ప్రాంతాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.మిగతాది 2లో...

# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా

## మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

- ఆపరేషన్ సిందూర్‌పై విమర్శలా
- పివోకెను పాక్ అప్పగించింది కాంగ్రెస్ కాదా
- రేవంతక రాహుల్ విమర్శలు దేనికి సూచన
- పాక్‌కు మద్దుతగా మాట్లాడడం దుర్మార్గం
- కవిత వ్యవహారంతో బిజెపికి సంబంధం లేదు



హైదరాబాద్:,**మే 29(జర్నలిస్ట్ వార్త):** భారత సైన్యం విజయాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్‌రెడ్డికి అది భాజపా కార్యక్రమంగా కనిపిస్తుందా అని మండిపడ్డారు. మన ఎంపీలు పార్టీలను పక్కన పెట్టి ప్రపంచమంతా తిరుగుతున్నారు. మిగతాది 2లో...

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

- రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది
- రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ



2లో.

# నాలుగేళ్ల కనిష్ఠానికి జీడీపీ వృద్ధి రేటు...

హైదరాబాద్:,**మే 29(జర్నలిస్ట్ వార్త):**
భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి వేగం కొంత మందగించింది. శుక్రవారం విడుదలైన అధికారిక గణాంకాల ప్రకారం, 2024-25 పూర్తి ఆర్థిక సంవత్సరానికి స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు 6.5 శాతంగా నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరమైన 2023-24లో నమోదైన 9.2 శాతం వృద్ధితో పోలిస్తే ఇది గణనీయమైన తగ్గుదల అని జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) వెల్లడించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జీడీపీ వృద్ధి 6.5 శాతంగా ఉండవచ్చని ఎన్ఎస్ఓ తన రెండో ముందస్తు అంచనాల్లో పేర్కొంది. ప్రస్తుతం విడుదలైన గణాంకాలు ఆ అంచనాలకు అనుగుణంగానే ఉన్నాయి. కొవిడ్ మహమ్మారి సంక్షోభం తదనంతరం ఆర్థిక వ్యవస్థ వేగంగా పుంజుకున్న తర్వాత, వృద్ధి రేటు ఈ స్థాయికి చేరడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఇక, 2024-25 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం (జనవరి-మార్చి 2025) విషయానికొస్తే, జీడీపీ వృద్ధి రేటు 7.4 శాతంగా నమోదైంది. అయితే, 2023-24 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో నమోదైన 8.4 శాతం వృద్ధితో పోలిస్తే ఇది తక్కువేనని ఎన్ఎస్ఓ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు, చైనా ఆర్థిక వ్యవస్థ 2025 మొదటి మూడు నెలల కాలంలో (జనవరి-మార్చి) 5.4 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి.

# పోలవరం బ్యాక్ వాటర్‌పై జాయింట్ సర్వే

క్షేత్రస్థాయిలో జాయింట్ సర్వే నిర్వహించాలని నిర్ణయించింది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి న క్రాస్ సెక్షన్లు, ఇతర సాంకేతిక సమాచారా న్ని కూడా సేకరించాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ), సిడబ్ల్యూసి హైదరాబాద్ వి భాగాన్ని ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర జల సంఘం (సిడబ్ల్యూసి) చీఫ్ ఇంజనీర్ (హైడ్రలాజికల్ స్టడీస్ ఆర్గనైజేషన్) విశాల్ గార్గ్ ఆదేశా లు జారీచేశారు. ఈ అధ్యయనానికి అయ్యే ఖ ర్చును పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పిపిఏ) భ రించనున్నది. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ని ర్మాణం వల్ల బ్యాక్‌వాటర్ కారణంగా తెలంగాణలోని ఆరు ప్రధాన వాగుల్లో డ్రైనేజీ వ్యవస్థకు తీవ్ర అంతరాయం కలుగడంతో పాటు అనేక గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తూ తమ అభ్యంతరాలను కేంద్ర జలసంఘం దృష్టికి తీసుకువెళ్ళింది. ఈ నేపథ్యం లో గత ఏప్రిల్ 8వ తేదీన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అధికారులతో జరిగిన అంతర్రాష్ట్ర సమావేశంలో ఈ ఆరు వాగులపై డ్రైనేజీ సమస్యల అధ్యయనం చేయాలని నిర్ణయించారు. దీనికి అనుగుణంగా, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ కేంద్ర జల సంఘాన్ని అధ్యయనం చేయాలని కోరింది. దీని ఆధారంగా కేంద్ర జల సం ఘం ఈ నెల 23న పోలవరం ప్రాజెక్టు అథారిటీ మెంబర్ సెక్రటరీకి ఒక లేఖ రాసింది.

### ఆరు వాగులపై సర్వే

పోలవరం ప్రాజెక్టు వల్ల తెలంగాణలోని ఆరు వాగుల క్రాస్ సెక్షన్లపై సర్వే కొనసాగనున్నది. అవి తురుబాక వాగు, ఏటపాక స్థానిక వాగు, గోదావరి కుడివైపున ఉన్న మరో స్థానిక వాగు, ఎదుళ్లవాగు,పెద్దవాగు, దొమ్మలవాగులపై ఇరు తెలుగు రాష్ట్రాల అధికారులు అధ్యయనం చేయనున్నారు.

### నిర్దిష్ట వ్యవధుల్లో సర్వే

డ్రైనేజీ సమస్యల అధ్యయనం కోసం ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు సంయుక్తంగా సర్వే చేసి, నిర్దిష్ట వ్యవధుల్లో అంటే 200 మీటర్ల నుంచి 750 మీటర్ల వరకు సర్వే చేయనున్నారు. సర్వేలో ప్రధానంగా వాగుల క్రాస్ సెక్షన్ల వివరాలు, ఆయా వాగులు ప్రధాన గోదావరితో అనుసంధానం, దోమలవాగు విషయంలో కిన్నెరసానితో కలిసే ప్రాంతాల అక్షాంశ, రేఖాంశాల వివరాలను (తగ్గించిన లెవెల్, చైనేజీతో సహా ఎక్సెల్ ఫార్మాట్‌లో) క్షుణ్ణంగా పరిశీలిస్తారు.

# బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు

**(మొదటి పేజి తరువాయి)**
శుక్రవారం ప్రధాని మోడీ ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మోడీ ప్రసంగిస్తూ త్రివిధ దళాలను, ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సోదరీమణుల కోపాన్ని ప్రపంచమంతా చూసిందని తెలిపారు. పాకిస్థాన్ లోపల.. వందల మైళ్ల లోపల.. వారి ఇళ్లల్లోకి చొరబడి ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసినట్లు- తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ గజగజలాడిందని.. దెబ్బతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వచ్చి కాల్పుల విరమణకు విజ్ఞప్తి చేసిందని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యం పనితీరుపై ప్రధాని ప్రశంసలు కురిపించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. స్వదేశీ ఆయుధ సామర్థ్యం, మేకిన్ ఇండియా శక్తిని ఇది ప్రపంచానికి చూపించింది. పాకిస్థాన్‌లో వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉగ్రస్థావరాలను నాశనం చేశాం. భారత ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి శత్రువులను గడగడలాడించాయని ప్రధాని మోడీ పేర్కొన్నారు. కాన్పూర్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ఆయన.. అమేథీలోని ఏకే203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందన్నారు. భారత సైన్యం దాడులకు



దిగివచ్చిన పాకిస్థాన్.. యుద్ధాన్ని ముగించాలంటూ వేడుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అణ్వాయుధ బెదిరింపులకు భారత్ బయపడదని, దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకోదన్నారు. పాకిస్థాన్ కుట్రలు, కుతంత్రాలు ఇక పనిచేయవని స్పష్టం చేశారు. ప్రతి ఉగ్రదాడికి తగిన సమాధానం చెప్పడమే భారత్ సిద్ధాంతమన్నారు. అందుకు సమయం, అనుసరించే విధానాన్ని సాయుధ బలగాలే నిర్ణయిస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రదాడులపై భారత్ ఎప్పుడూ తీవ్రంగా స్పందిస్తుందని.. సైన్యం సమయం, ప్రణాళికలు వేసుకుని దాడి చేస్తుందని చెప్పుకొచ్చారు. ఇక అణు బెదిరింపులకు భారత్ ఎప్పుడూ భయపడదని తెలిపారు. స్వచ్ఛమైన కాన్పూర్ శైలిలో చెప్పాలంటే.. శత్రువు ఎక్కడున్నా వాళ్ల అంతు చూస్తామని మోడీ హెచ్చరించారు. కేవలం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆయుధాలనే ఆపరేషన్ సిందూర్‌లో ఉపయోగించినట్లు- చెప్పారు. ప్రపంచమంతా మేక్ ఇన్ ఇండియా శక్తిని.. మన దేశీ ఆయుధాలను చూసిందన్నారు. ఇక మన బ్రహ్మోస్ క్షిపణులు శత్రు భూభాగంలోకి ప్రవేశించి లక్ష్యాలను గుర్తించి విధ్వంసం సృష్టించిందని వెల్లడించారు. రక్షణ రంగంలోని పెద్ద కంపెనీలన్నీ ఉత్తరప్రదేశ్‌లోనే ఉన్నాయని.. అమేథీకి సమీపంలోనే ఏకే-203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందని చెప్పారు. బ్రహ్మోస్ కొత్త చిరునామా ఉత్తరప్రదేశేనని మోడీ ప్రకటించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో భారత ప్రభుత్వం.. పాకిస్థాన్‌పై కఠిన నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాలు నిలిపేసింది. వీసాలను రద్దు చేసింది. అలాగే అటారీ సరిహద్దు నిలిపేసింది. ఇక మే 7న పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతేకాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయి. ఈ కార్యక్రమంలో సిఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ సుందరి ఎవరో ?

**(మొదటి పేజి తరువాయి)**
, ఇటు రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ చివరి ఘట్టాన్ని వీక్షించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, సెలబ్రెటీలు, సినీ, రాజకీయ ప్రముఖులు కూడా హాజరవుతున్నారు. ఇందుకు అనుగుణంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు జరిగాయి. 72వ ప్రపంచ సుందరిగా ఎంపికైన విజేత తలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కిరీటం పెట్టనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 108 మంది వివిధ దేశాల పోటీదారులు అందం, ఉద్దేశం, ఐక్యతను జరుపుకునే ఈ కార్యక్రమంలో మిస్ వరల్డ్ కిరీటం కోసం పోటీపడతారు. సుమారు 20 రోజుల పాటు జరిగిన వివిధ కార్యక్రమాల్లో వీరంతా పాల్గొని తమ ప్రతిభను చాటటంతో పాటు, తెలంగాణలో ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను సందర్శించిన సంగతి తెలిసిందే. 'తెలంగాణ జరూర్ ఆనా నినాదాన్ని' ఈ వేడుక ద్వారా ప్రపంచవ్యాప్తం చేశారు. గ్రాండ్ ఫినాలేలో విజేతగా ఎంపికైన వారికి రూ.8.5 కోట్ల ప్రైజ్ మనీని అందించనున్నారు. కాగా ఈ వేడుకకు మిస్ వరల్డ్ 2016 స్టెఫానీ డెల్ వాలె, భారతీయ ప్రెజెంటర్ సచిన్ కుంభర్ హోస్ట్‌లుగా వ్యవహరిస్తారు. బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ ఫైనల్స్‌లో స్టేజ్ పైన లైవ్ ప్రదర్శనలు ఇవ్వనున్నారు. ప్రముఖ మానవతావాది, నటుడు సోనూ సూద్‌కు మిస్ వరల్డ్ హ్యూమానిటేరియన్ అవార్డును ప్రధానం చేయనున్నారు. ఆయన ఫైనల్స్ కు న్యాయ నిర్ణేతగా కూడా వ్యవహరిస్తారు. ఇతర జ్యూరీలుగా సుధా రెడ్డి, డాక్టర్ కారినా టర్రెల్ (మిస్ ఇంగ్లాండ్ 2014), మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లీ ఉన్నారు. మిస్ వరల్డ్ 2017, బాలీవుడ్ నటి మనుషి చిల్లర్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా కనిపించనున్నారు. ఈ గ్రాండ్ ఫినాలే కార్యక్రమం భారతదేశంలో సోనీ లివ్లో లైవ్, మిస్ వరల్డ్ యూ ట్యూబ్ ఛానెల్ లో ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. దాదాపు 150 దేశాల్లో జాతీయ టెలివిజన్లో ఈ కార్యక్రమం ప్రసారం చేసేందుకు ఏర్పాట్లు చేశారు.

ఫైనల్స్‌లో ఎంపిక విధానం

మిస్ వరల్డ్ 2025లో పాల్గొన్న 108 మంది పోటీదారుల నుండి, ప్రతి ఖండం అంటే అమెరికా, కరీబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా, ఓషియానియా నుండి 10 మంది సెమీ ఫైనలిస్టులు, మొత్తం 40 మంది క్వార్టర్ ఫైనల్స్‌కు చేరతారు. %-% కొందరు పోటీదారులు ఫాస్ట్-ట్రాక్ ఛాలెంజ్‌ల ద్వారా ఇప్పటికే క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**- రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది**

**- రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ**







**వరంగల్/మే 30(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. శు క్రవారం వరంగల్ (తూర్పు)నియోజక వర్గ పరిధిలోని 19 డివిజన్ వివేకానంద కాలనీలో 15వ, ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులతో పాటు 41వ, డివిజన్ లో ఎస్ డి ఎఫ్ నిధులు రూ.34 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం శంకుస్థాపన నిర్వహించిన పనులతో మరిన్ని పనులు మిగిలి ఉన్నాయని తెలిపారు. వారు అధికారంలోకి వచ్చిన తర్వాతనే మళ్లీ కొత్త రోడ్లు వేయడం జరుగుతుందని చెప్పారు. నియోజకవర్గంలో ఎక్కడా, ఏ సమస్య ఉన్న వరంగల్ నగర మేయర్, జిల్లా కలెక్టర్, కమిషనర్లు వెంటనే స్పందిస్తున్నారు. సరైన రీతిలో సహకారం అందిస్తున్నారని గుర్తు చేశారు. గతంలో ముఖ్యమంత్రి రూ.10 కోట్ల ఎస్ డి ఎఫ్ ఫండ్ అందించారని గుర్తు చేసిన మంత్రి మరో 5 కోట్ల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని వచ్చే నిధులను అభివృద్ధి పనుల కోసం వినియోగిస్తామని తెలిపారు. వెల్ఫేర్ ఆక్టివిటీస్ లో భాగంగా మహిళలకు రైతులకు వేర్వేరుగా అనేక రకాల అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. యువత కోసం రాజీవ్ యువ వికాసం అనే కొత్త పథకం, నాణ్యమైన భోజనం పెట్టాలని సన్న బియ్యం పథకాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అభివృద్ధి, విద్య, వైద్యం సంక్షేమాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్లడానికి కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రితో పాటుగా క్యాబినెట్ మంత్రులుగా ఉన్న తాము స్థానికంగా ఉన్న నాయకులు ప్రజాప్రతినిధులు కృషి చేస్తూ ప్రజలకు అనుకూలంగా పనులు జరిగే విధంగా సహకరిస్తున్నారని పేర్కొన్నారు. జూన్ 6వ తేదీన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ రాబోతున్నాయని, అనంతరం ఆ కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఇళ్ళు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని, తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, బల్దియా ఇన్చార్జ్ ఎస్ఇ శ్రీనివాస్, తహశీల్దార్ ఇక్బాల్, స్థానిక నాయకులు నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా

## మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేయాల్సి వచ్చిందో ప్రపంచానికి చెబుతున్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..అసలు పీవోకేను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు?. కాంగ్రెస్ కారణంగానే పీవోకే అంశం రావణ కాష్టంగా రగులుతూనే ఉంది. ఉగ్రవాదులు దాడి చేస్తే గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లాగా సంతాపాలతో సరిపుచ్చుకోలేదు. పాక్ భూభాగంలోకి వెళ్లి మరీ సర్జికల్ స్ట్రైక్ చేసింది మోదీ సర్కారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్‌కు ఎలా నరకం చూపించామో ప్రపంచం చూసిందని కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గం అన్నారు.. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మన పాకిస్థాన్' అని అన్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మనసులో ఏముందో అదే బయటకు వచ్చిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీకి ఈ జన్మలో ప్రధాని అయ్యే అవకాశం లేదని పేర్కొన్నారు. అసలు పివొకెను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్లే పివొకె అంశం ఇంకా రావణ కాష్టంగా రగులుతూనే ఉందని అన్నారు. ఉగ్రవాదులు దాడి చేస్తే.. గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లా సంతాపాలతో సరిపుచ్చుకోలేదని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశ ప్రజలు కోరుకున్నారు.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదులకు ప్రధాని మోడీ తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యాయన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను భారత సైన్యం స్పష్టంగా వివరించిందని.. ఇది ఎవరికీ తెలియకుండా జరిగింది కాదని పేర్కొన్నారు. భారత్ తమపై దాడులు చేసిందని పాక్ ప్రధాని కూడా ప్రపంచ దేశాల ముందుకు ఒప్పుకున్నారని.. కానీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, రాబర్ట్ వాద్రా ఈ విషయంలో వితండవాదం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్, రాబర్ట్ వాద్రా, రేవంత్‌రెడ్డి.. ముగ్గురూ దేశ సైనికశక్తిని తక్కువ చేసి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైన్యం విజయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. ఏం సాధించారని తిరంగా ర్యాలీలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు.. సైన్యం విజయాన్ని తిరంగా ర్యాలీ పేరుతో దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్ రెడ్డికి అది బీజేపీ కార్యక్రమంగా కనిపిస్తుందా అని ప్రశ్నించారు.

# కాళేశ్వరం ప్రపంచ అద్భుతాల్లో ఒకటి

హైదరాబాద్:,**మే 29(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దీంతో లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు.

లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. సదస్సులో.. 'స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడం లో తెలంగాణ ఎందుకు ముఖ్య' అనే అంశంపై కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. ఈ సదస్సులో వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు- తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ తన ప్రధానోపన్యాసంలో వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో టాప్ 5 మల్టీనేషనల్ కంపెనీల అతిపెద్ద క్యాంపస్‌లు నెలకొల్పాయి. టీఎస్ ఐపాస్‌తో సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం

ప్రవేశపెట్టాం. కేసీఆర్ తీసుకొచ్చిన టీ-ఎస్ ఐపాస్‌తో పెట్టు-బడులను భారీగా ఆకర్షించింది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి విప్లవాత్మక విధానం లేదు. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టు-బడులు వచ్చాయి. తెలంగాణకు ఐటీ- కంపెనీలు తీసుకువచ్చి 10 లక్షల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాము. మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్ మా విధానం. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి. తెలంగాణలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించామని కేటీఆర్ గుర్తు చేశారు. దృఢ నాయకత్వం, ప్రజల జీవితాలను మార్చాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్భుతమైన ప్రగతి సాధ్యమని తెలంగాణ రాష్ట్రం నిరూపించిందని అన్నారు. తొమ్మిదేళ్ల భారాస పాలనలో తెలంగాణ సాధించిన విజయాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సంపద సృష్టించడంతో పాటు- సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమానంగా పంచడమే తమ హయాంలో తెలంగాణను దేశంలోనే ప్రత్యేకంగా నిలిపిందని వివరించారు.

# టీచర్ల సర్దుబాటుకు సర్కార్ గ్రీన్‌సిగ్నల్

ఉపాధ్యాయులు పాఠశాలల అవసరాలకు మేరకు పరస్పర బదిలీలకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. తాత్కాలిక పద్ధతిలో కొత్తగా పోస్టింగ్‌లు పొందిన ఉపాధ్యాయులు ఈ నెల 13లోగా నూతన పాఠశాలలోరిపోర్టు చేసి, విధులు నిర్వహించాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చడం, విద్యా నాణ్యతను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అధికారులు పేర్కొన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 10 మంది లోపు విద్యార్థులకు ఒక టీచర్, 11 నుండి 60 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు, 61 నుంచి 90 విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు, 91 నుంచి 120 మంది విద్యార్థులకు నలుగురు, 121 నుంచి 150 మంది విద్యార్థులకు ఐదుగురు టీచర్లు, 151 నుంచి 200 మంది విద్యార్థులకు ఆరుగురు టీచర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, అలాగే 200 మంది విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ తర్వాత ప్రతి 40 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో 6, 7 తరగతులున్న చోట ఒకటి నుంచి -20 మంది విద్యార్థులకు ఒక లాంగ్వేజ్, మరొకరు నాన్ లాంగ్వేజ్ చొప్పున ఇద్దరు టీచర్లు, ఆపైన ఉంటే నలుగురు ఉపాధ్యాయులను నియమించాలి.

## అడిషనల్ డీసీపీగా భాధ్యతలు చేపట్టిన రాయల ప్రభాకర్ రావు



**వరంగల్/మే30(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ లా అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ విభాగం అదనపు డీసీపీ గా రాయల ప్రభాకర్ రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ పనిచేస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బదిలీ పై వచ్చిన ప్రభాకర్ రావు గతంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏసీపీ గా పనిచేయడం తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా లో వివిధ హోదాల్లో సమర్ధవంతంగా పనిచేశారు.

## ప్రజా ప్రభుత్వంతోనే ప్రతి ఒక్కరికీ న్యాయం

### మంత్రి కొండా సురేఖ

### వరంగల్ లో ప్రజా సమస్యలు పరిష్కరించిన మంత్రి



**వరంగల్/మే30(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగు నింపడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శుక్రవారం ఆమె హనుమకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని వివిధ వర్గాల ప్రజలు హనుమకొండలోని తమ నివాసానికి చేరుకొని సమస్యలు మంత్రి సురేఖకి విన్నవించారు. ప్రతి సమస్య వింటూ ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతూ మంత్రి సురేఖ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మంత్రి ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేదల సంక్షేమం అభివృద్ధిలకు తెలిపారు. ప్రాధాన్యత ఇస్తూ పాలన పాలన సాగిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల ముందుకు సాగుతున్నాయని తెలిపారు.

## ప్రజల్లో ధైర్యాన్ని కలిగించాటానికే ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్





**హన్మకొండ/మే30(జర్నలిస్ట్ వార్త):** ప్రజలకు ధైర్యాన్ని కలిగించాటానికే ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహిస్తున్నామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. శుక్రవారం హన్మకొండ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొన్ని జెండా ఊపి ఈ కవాతు ప్రారంభించారు. హన్మకొండ బస్టాండ్, బ్రాహ్మణ వాడ, అలంకార్ జంక్షన్, హన్మకొండ చౌరస్తా మీదుగా అశోక జంక్షన్ వరకు ఈ కవాతు కొనసాగినది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర హెూం శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం వరంగల్ పోలీస్ కమిషనరరేట్ పరిధిలో ఏడు రోజుల పాటు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ కవాతు నిర్వహించడం జరుగుతుందని. ఈ కవాతు ముఖ్య ఉద్దేశం ఎలాంటి అల్లర్లు, మత ఘర్షణ లు తలెత్తిన తక్షణమే స్పందించి స్థానిక పోలీసులకు సహకారం అందిస్తూ ప్రజలకు ప్రజలకు శాంతి భద్రతలపై భరోసా కల్పించడమే లక్ష్యంగా ఈ కవాతు నిర్వహిస్తున్నట్లుగా పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఆర్. ఏ. ఎఫ్ డిప్యూటీ కామాండెంట్ సరస్వతి, హన్మకొండ ఏసీపీ నర్సింరావు, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఇన్స్పెక్టర్లు సతీష్,రవికుమార్, సత్యనారాయణ రెడ్డి తో పాటు ట్రాఫిక్, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వమే ఆలస్యం చేస్తే ఎలా?

- మూడునెలల సమస్యకు పరిష్కారమేది? - ప్రభుత్వ ఖజానాకు గండి కొడితే ఇంతేనా?
- సమస్య విచారణ స్థాయిలో ఉందంటే అదో గోల - గ్రౌండ్ స్థాయి నుంచి సీఈఓ స్థాయి వరకు విచారణ పూర్తి
- చర్యలు తీసుకోకుండా కాలయాపనేంటి?






విచారణకు వచ్చిన అధికారికి ఫిర్యాదు చేస్తున్న స్థానికులు



వక్ఫ్ బోర్డు సీఈఓకు ఫిర్యాదు చేసిన స్థానికులు

**వరంగల్/మే 29(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ దర్గాలో తల వెంట్రుకల విక్రయాలపై వచ్చిన ఆరోపణలు తెలిసిందే. ప్రభుత్వ ఖజానాపై కన్నేసి కొందరు కలిసి లక్షల రూపాయల నష్టం కలిగించారు. వారిపై సంబంధిత అధికారులకు స్థానికులు విసుగెత్తక ఫిర్యాదులు సమర్పించారు. జరిగిన వ్యవహారంలో గ్రౌండ్ స్థాయి నుంచి వక్ఫ్ బోర్డు సీఈఓ వరకు విచారణ పూర్తి పూర్తిచేసి ప్రభుత్వానికి నివేదికను సమర్పించినట్లు వక్ఫ్ బోర్డు సీఈఓ మహమ్మద్ అసదుల్లా తెలిపారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే అన్నారం దర్గాలో జరిగిన తల వెంట్రుకల అక్రమంపై సమాచారం ప్రభుత్వానికి తెలిసింది. అప్పుడు నేరుగా ప్రభుత్వం చొరవ తీసుకొని సంబంధిత వక్ఫ్ బోర్డు సీఈఓ అధికారి పూర్తి విచారణ కొనసాగించి సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించింది. ఆ క్రమంలో ఉన్నతాధికారులు విచారణ కొనసాగించి పూర్తి చేశారు. ఈ అక్రమణం జరిగి దాదాపు రెండు నెలలు దాటి మూడు నెలలు కావస్తోంది. జరిగిన అక్రమంపై ఉన్నతాధికారులతో పాటు ప్రభుత్వానికి పూర్తి స్పష్టత ఉంది. అయినప్పటికీ ఒక్క సమస్యను పరిష్కరించేందుకు మూడు నెలల సమయం వృధా అయితే ఎలా? ప్రభుత్వ ఖజానా గండి కొట్టి, మోసం చేసిన వారి పట్ల అధికారులకు పట్టింపు లేకపోయినా స్థానికులే వివరణ ఇచ్చారు. అయినప్పటికీ విచారణ చేపట్టిన అధికారులు నివేదిక సమర్పిస్తే చర్యలు తీసుకోవడానికి కాలయాపన చేయడమేంటని పలువురు ప్రభుత్వ పనితీరును అనుమానిస్తున్నారు. ప్రచారంలోకి వచ్చిన సమస్య ఇప్పటికీ విచారణ స్థాయిలోనే ఉందంటే అదో గోల, స్థానికులు ఫిర్యాదులు చేయడం, అధికారులు విచారణ పూర్తి చేయడం, నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందించడం జరిగినప్పుడు చర్యలు తీసుకోవడానికి సమస్య ఏంటని పలువులు మాట్లాడుతున్నారు. జరిగిన అక్రమ వ్యవహారంలో ఉన్నతాధికారులు, రాజకీయ నాయకుల హస్తం ఉన్నందువల్లే చర్యలు తీసుకోవడానికి నిరాకరిస్తున్నట్లు బహిరంగ చర్చ జరుగుతోంది. ప్రజలు ప్రచారణలోనే నిర్మోహమాటంగా మాట్లాడుతున్నారు. సాధారణంగా ఎవరైనా ఇతరుల వద్ద అప్పుగా తీసుకున్న ఆర్థికాన్ని తిరిగి ఇవ్వడం ఆలస్యం అయితేనే వివిధ రకాల కేసులు మోపి, చట్టపరమైన ఆంక్షలు విధిస్తున్నారు. మరి ఇక్కడ నేరుగా వారు, వీరు అనేది కాకుండా డైరెక్ట్ ప్రభుత్వ ఖజానాకు ఒక ప్రణాళిక బద్ధంగా ప్లాన్ ప్రకారం లక్షల రూపాయలను కొల్లగొట్టారు. అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుల సమర్పిస్తే, ఇప్పటివరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఉన్నతాధి అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లిన వ్యక్తులు నిరాశకు గురవుతున్నారు. అధికారులు ఎలాగూ పట్టించుకోరు. స్థానికులు ఫిర్యాదు చేసిన పట్టింపు చేయడం లేదు. ఇలాంటప్పుడు నిరాశకు గురైన వారు ఇంకా ఏమైనా స్థానికంగా అక్రమాలు జరిగితే ఫిర్యాదు చేసేందుకు సాహసించే అవకాశం ఉంటుందా? ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కోల్పోయే ప్రమాదం కనిపిస్తుంది. కాస్త కూస్తో ప్రజల్లో ఉన్న ధైర్యసాహసాలను నశింపజేయకుండా తక్షణమే చర్యలు తీసుకునే అవకాశం ప్రభుత్వం తీసుకోనుందా? వేచి చూడాల్సిందే మరి..

## యువత క్రీస్తు మార్గం లో నడుచుకోవాలి

### పాస్టర్ రెవరెండ్ ఇమ్మడి ఆంధ్రయ



**వర్ధన్నపేట/మే30(జర్నలిస్ట్ వార్త):** యువత క్రీస్తు మార్గం లో నడుచుకోని, చెడు మార్గాలను విస్మరించి క్రీస్తును అనుసరించి తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని వర్ధన్నపేట ఎన్ఐసిజీవో పాస్టర్ రెవరెండ్ ఇమ్మడి ఆంధ్రయ అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎన్ఐసిజీవో చర్చిలో యూత్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ యూత్ ఫెస్టివల్ కు మినిస్ట్రీ యూత్ స్పీకర్స్ అభిషేక్ చాకో, జెర్మియా ఫెబ్, థామస్, టామ్ లు ముఖ్యఅతిథిలుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా చర్చ్ పాస్టర్ రెవరెండ్ ఇమ్మడి ఆంధ్రయ మాట్లాడుతూ యువత ప్రయాణించాల్సిన మార్గం, దేశాభివృద్ధిలో యువత యొక్క పాత్ర అనే అంశాలపై యూత్ ఫెస్టివల్ లో వివరించారు. యువత చెడుమార్గంలో నడవకుండా మంచి మార్గంలో ప్రయాణించాలని సూచించారు. చెడు వ్యసనాలను విస్మరించి మంచి సంకల్పంతో జీవిస్తూ సమాజ సేవలో గుర్తింపు పొందాలన్నారు. సన్మార్గంలో నడిచేందుకు క్రీస్తు బోధనలు అనుసరించి సన్మార్గంలో అనుసరించాలని అన్నారు. నేటి యువత దేశాభివృద్ధి కోసం ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని విలువలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. మద్యపానం, సిగరెట్, గుట్కా, డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో కొండేటి వెంకటేశ్వర్లు, సిలువేరు ఆనందం, కొండేటి కుమారస్వామి, గాయల సుమన్, కొండేటి దీవెన్, ట్రైసన్, సతీష్ పాల్, అభిలాష్, పాల్గొన్నారు.

## పరమేశ్వర హ్యాండీక్రాఫ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ పడిదల నవీన్ కుమార్ కు సన్మానం



**పర్వతగిరి/మే30( జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని చెన్నారం గ్రామస్తులు (పి హెచ్ సి) ప్రైవేటు ప్రాజెక్ట్ లిమిటెడ్ ఛైర్మన్ పడిదల నవీన్ కుమార్ శుక్రవారం పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ యాకుబ్ షావాలి దర్గాను దర్శించుకుని చాదర్ సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ నవీన్ కుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ మొదటిసారిగా కుటుంబ సమేతంగా అన్నారం యాకూబ్ షావలి దర్గాను దర్శించుకోవడం మాకు చాలా ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్ నాయక్, లకావత్ నవీన్, విజేందర్ రెడ్డి, నవీన్, రంజిత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించాలి

### - సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం

### - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్/మే 30(జర్నలిస్ట్ వార్త): భూభారతి, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డ్స్ మంజూరిపై సంబంధిత శాఖ అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి పథకంలో జూన్ 3 నుండి 20 వరకు గ్రామ సభలు నిర్వహించి, రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ, అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించుటలో నిరంతర కృషి, నిబద్ధతతో రైతులకు న్యాయం చేయాల్సిందిగా సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంపై మాట్లాడుతూ మొదటి విడతలో చేపట్టిన ఇండ్లను అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని, మంజూరు అయిన మొదటి విడత ఇందిరమ్మ ఇల్లు నెల రోజుల్లో పూర్తి కావాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. రెండో విడత ఎంపికలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించుటలో ప్రజా ప్రభుత్వం నియమ నిబంధనలను పాటిస్తూ ఎంపిక చేయాల్సిందిగా సూచించారు. గ్రామాలలో ఎలాంటి ఆరోపణ లేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాల్సిందిగా పలు సూచనలు చేశారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేత ఆమోదం పొందిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను స్థానిక ఎమ్మెల్యేల ఆమోదంతో తక్షణమే పంపిణీ చేయాలన్నారు. ఇంక పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను జూన్ 6 వరకు అందించుటకు సంబంధిత తహశీల్దార్లు, ఎంపీడీఓలు బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ, నిబద్ధతగా పని చేయాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా మాట్లాడుతూ యువ వికాసం లబ్ధిదారుల ఎంపికైన వారికి జూన్ 2న రెండు మంజూరు పత్రాలు చేయడం జరుగుతుందని, దానికి ప్రభుత్వ నిబంధనల మేరకు కార్యక్రమాన్ని అర్హులైన రబ్ధిదారులకు అందించుటకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఈడి ఎస్సీ కార్పొరేషన్ అధికారి సురేష్ ని ఆదేశించారు.

**రేషన్ కార్డుల మంజూరి**

రేషన్ కార్డ్ మంజూరిలో భాగంగా ప్రజా పాలన కౌంటర్ల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శుల ద్వారా, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులను సంబంధిత మండల తహశీల్దార్ల ద్వారా ఎంక్వయిరీ చేసి, అర్హత మేరకు రేషన్ కార్డులు మంజూరి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి, డిఆర్ఓ విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి, సంబంధిత శాఖల అధికారులు తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు





**చెన్నారావుపేట/మే30(జర్నలిస్ట్ వార్త):** చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ (కట్టయ్య పెల్లి) గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బొంత కుమార్ తల్లి సమ్మక్క శుక్రవారం అనారోగ్యంతో మరణించగా విషయాన్ని తెలుసుకున్న మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ లు సమ్మక్క పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశెరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్,చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్య గౌడ్, బొంత శ్రీను మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న,నాయక్ బోనగిరి సారయ్య, ముత్యం భద్రయ్య, బాధవత్ వీరు నాయక్ బాధవత్ పెద్ద వీరు, బొంత సారయ్య, చిట్టె లింగయ్య,తేజవత్ భద్రు,మంకు కర్నాకర్ రెడ్డి, లక్క రాజు, గుగులోత్ నాని, తూటి చిన్న శ్రీను,పుల్లా రెడ్డి,ఇస్లావత్ వీరు,లావుడ్యా రాంసింగ్, బొంతభూపాల్, కయాజ్ తేజవత్ శివ,బొంత అనిల్, సురేష్, పడిదం రాకేష్, జిడ్డి ప్రవీణ్, సిద్ధ జనార్దన్,సిద్ధ సుమన్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ



**చెన్నారావుపేట/మే30(జర్నలిస్ట్ వార్త):** చెన్నారావుపేట మండల కేంద్రంలో దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ పంపిణీ చేసారు.. మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ గ్రామ అద్యక్షుడు లక్క రాజు తల్లి కమలమ్మ అనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందారు. ఈ మేరకు బాధిత కుటుంబానికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 60 వేల రూపాయల చెక్కుని అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య గౌడ్, నాయకులు మెంతుల రమేష్, ప్రతాప్ రెడ్డి,రవి నాయక్, బాలు నాయక్,గూగులోత్ నాని, స్వామి నాయక్, అబ్బు,భూపాల్, గుర్రం నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు

## -హెడ్మాస్టర్ రవీందర్



**చెన్నారావుపేట/మే30(జర్నలిస్ట్ వార్త):** ప్రైవేటు పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అనిహెడ్మాస్టర్ రవీందర్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లను పెంచాలని ప్రభుత్వ ఆదేశాల అనుగుణంగా ఎంపీ యుపిఎస్ బోజేర్వు ప్రధానోపాధ్యాయులు రవీందర్ వారి ఉపాధ్యాయ బృందం అడ్మిషన్లను ఆహ్వానిస్తూ పాఠశాల ప్రత్యేకతలను వివరిస్తూ గ్రామం లో ఇంటింటికి తిరుగుతూ అడ్మిషన్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.. అనంతరం రవీందర్ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను బోధించే ఉపాధ్యాయులు ఎంఏ, పి హెచ్ డి, బిఈడి వంటి చదువులు చదివిన మరియు ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్య బోధించబడుతుంది అంతేకాకుండా మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ మరియు ప్రభుత్వం తరఫున ఉచిత పుస్తకాలు,దాతల సహాయంతో నోటు బుక్స్ మరియు స్కూల్ యూనిఫామ్ బ్యాగు వంటివి ఉచితంగా ఇస్తారన్నారు. పుష్టికరమైన మధ్యాహ్న భోజనం ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తుంది, సొంత గ్రామంలోని పిల్లలు చదువుకున్నట్లయితే ప్రయాణ సమయము మరియు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చదువుకోగలరు అన్నారు., విద్యార్థులకు ఎటువంటి ఒత్తిడి లేకుండా మనసుకు అర్థమయ్యే విధంగా తెలుగు మీడియం మరియు ఇంగ్లీష్ మీడియం లో విద్య బోధించబడును, అని వివరిస్తూ తల్లిదండ్రులకు తెలియజేశారు దయచేసి గ్రామస్తులు అందరూ పాఠశాలలో విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి డబ్బును ఆదా చేసుకోవాలని ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాలని ప్రధానోపాధ్యాయులు రవీందర్ కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కుసుమ సతీష్ పేరెంట్స్ కమిటీ సభ్యులు నూకల కృష్ణ యాదవ్ పాఠశాల ఉపాధ్యాయులు రాజు, పరమేశ్వర్, రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు

# నర్సంపేట మిని స్టేడియం లో కొనసాగుతున్న కబడ్డీ

## -రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరాలను సందర్శించిన డివైస్ఓ సత్యవాణి



**నర్సంపేట/మే30( జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ వరంగల్ అనుమతితో జిల్లా యువజన, క్రీడల అధికారిని వరంగల్ జిల్లా టీవీఎల్ సత్యవాణి ఆధ్వర్యంలో శుక్రవారం మిని స్టేడియం నర్సంపేటలో గత నెల రోజులుగా కొనసాగుతున్న కబడ్డీ, రెజ్లింగ్ క్రీడా వేసవి శిక్షణ శిబిరాలను సందర్శించరు క్రీడాకారుల హాజరు వివరాలను తెలుసుకొని స్టేడియంలో గల సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ సత్యవాణి మాట్లాడుతూ మిని స్టేడియం నర్సంపేటలో మే 1వ తేదీ నుండి వేసవి కబడ్డీ రెజ్లింగ్ శిక్షణ శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, ప్రతిరోజు శిక్షణ శిబిరానికి హాజరవుతున్న క్రీడాకారులకు శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో క్రీడా సర్టిఫికెట్లు అందజేస్తామని, మిని స్టేడియం అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నామని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్సార్ యూనివర్సిటీ డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ , వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఈసాల లక్ష్మయ్య, స్టేడియం ఇన్చార్జి కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్, స్టేడియం ఇన్చార్జి రెజ్లింగ్ కోచ్ సిరపురపు మహేష్, అథ్లెటిక్స్ కోచ్ ఉరుసుల శేఖర్ యాదవ్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అకాడమీ సీనియర్ రెజ్లింగ్ క్రీడాకారుడు, వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కుంట విజేందర్ యాదవ్ మరియు కబడ్డీ, రెజ్లింగ్ క్రీడలకు చెందిన 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందించాలి

## అఖిల భారత రైతుకుల సంఘం డిమాండ్




**నర్సంపేట/మే30(జర్నలిస్ట్ వార్త):** ఈ వర్షాకాల సీజన్ ప్రారంభంలో రైతులు తమకున్న వ్యవసాయ భూములను సదును చేసుకొని విత్తనాలు నాటబోతున్నటువంటి సందర్భంలో మార్కెట్లో నకిలీ విత్తనాలను అరికట్టాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ,రెవెన్యూ పోలీస్ శాఖల పైన ఉందని నిత్యం తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం కూడా ఉందని డిమాండ్ చేస్తూ అఖిలభారత రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నర్సంపేట ఆర్డీఓ కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా అఖిలభారత రైతుకుల సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గట్టి కృష్ణ జక్కుల తిరుపతి లు మాట్లాడుతూ వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్న సందర్భంలో రైతుల యొక్క అమాయకత్వాన్ని ఆశ్రగా చేసుకొనిమార్కెట్లో విత్తనవ్యాపార వర్గాలు నకిలీ విత్తనాలను అమ్మే ప్రమాదం ఉందని గతంలో రైతులను మోసాలు చేసి నకిలీ విత్తనాలు అమ్మినటువంటి సందర్భాలు కూడా ఉన్నాయని గత సందర్భాలు పునరావడం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత. రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారుల మీద ఉందని నిత్యం తనిఖీలు నిర్వహించి నకిలీ విత్తనాలు అమ్ముతున్నటువంటి వ్యాపార వర్గాలను వారి యొక్క లైసెన్స్ రద్దు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు అంతేకాకుండా ఈ వ్యవసాయ సీజన్ కు ఒక నిర్దిష్టమైనటువంటి ప్రణాళికను రూపొందించి రైతంగానికి అన్ని రకాల విత్తనాలు, ఎరువు పురుగుమందులను వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ రూపంలో అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు సంఘం డివిజన్ నాయకులు భోగి సారంగపాణి భీమ గాని మల్లయ్య ఐలయ్య ఐ ఎఫ్ టి యు నాయకులు గొర్రె ప్రదీప్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపు లతో మా జీవితాలు బుగ్గిపాలు



**వేంసురు/మే30(జర్నలిస్ట్ వార్త):** మద్యం బెల్ట్ షాపు లతో మా జీవితాలు బుగ్గిపాలు ఔతున్నాయి అని ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని శంభునిగూడెం గ్రామానికి చెందిన ఉపాధి హామీ మహిళా కార్మిక మహిళలు మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. భర్త లే కాకుండా చిన్న పిల్లలు కూడా మద్యానికి బానిసలు గా మారి జీవితాలు పాడు చేసుకుంటున్నారు అని కొందరు మహిళలు ఊరూ వదిలి వెళ్లిపోయారని వెంటనే మద్యం బెల్ట్ షాపు లను తొలగించాలని కోరారు. అధికారులు స్పందించి బెల్ట్ షాపుల పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.తర్వాత గ్రామ మద్యపాన నిషేధ పోరాట కమిటీ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు లో నిర్లక్ష్యం

## -రోడ్డుపై ధాన్యం తరలించాలని రైతు వేడుకోలు



**పర్వతగిరి/మే30(జర్నలిస్ట్ వార్త):** గత 15 రోజుల క్రితం కాంటా లు చేసిన ధాన్యం తరలింపు లో ఐకేపీ నిర్వాహకులు, అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, రోడ్డుపై ధాన్యం బస్తాలతో ఇబ్బందులు పడుతున్నామని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే... మండలంలోని రావూరు గ్రామంలో నోముల రమేష్ అనే రైతు తన ధాన్యాన్ని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో పోశాడు. కాగా, చాలా రోజుల తర్వాత ధాన్యం కాంటాలు పెట్టారని, కాంటా పెట్టి 15 రోజులు గడుస్తున్నా ధాన్యాన్ని తరలించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. తనకు చెందిన ధాన్యం 180 బస్తాలు కాగా, 100 బస్తాలను పాఠశాల ఆవరణలో, మిగతా 80 బస్తాలను రోడ్డుపై కవర్లు కప్పి ఉంచినట్లు తెలిపాడు. కొనుగోలు కేంద్రం లో అందరి ధాన్యాన్ని తరలించారని, తన ఒక్కడి ధాన్యాన్ని మాత్రమే ఆపివేయడం లో అంతర్యం ఏంటని ప్రశ్నిస్తున్నాడు. వర్షం వల్ల బస్తాలు తడిసే ప్రమాదం ఉందని, అధికారులు స్పందించి బస్తాలను తరలించాలని డిమాండ్ చేశారు.



# రైతుల వద్ద కొనుగోళ్లు పూర్తి

## పర్వతగిరి సహకార సంఘం చైర్మన్ మోటపోతుల మనోజ్ గౌడ్



**పర్వతగిరి/మే30(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి సహకార సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో శుక్రవారంతో పూర్తి అయినట్లు చైర్మెన్ మోటపోతుల మనోజ్ గౌడ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ సొసైటీ పరిధి లొ నీ నారాయణపురం, బూర్గుమల్ల, పెద్దతండా, సి కే తండా, ముంజలకుంట తండా, మూడు తండా ఆరు కొనుగోలు కేంద్రముల నుండి శుక్రవారం వరకు 1,29602 బస్తాలు, 51840. 80 క్వింటాలు కాగా వీటిని 201 లారీల్లో వివిధ ప్రాంతాల రైస్ మిల్లులకు తరలించినట్టు తెలిపారు. రైతులందరికీ త్వరలో వారి అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యే విదంగా సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమం లొ సి ఈ ఓ. సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# కెవికె ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం



**రాయపర్తి/మే30(జర్నలిస్ట్ వార్త):** కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు ఆధ్వర్యంలో మండలంలోని సన్నూరు,కొండాపురం, పోతిరెడ్డిపల్లి, కొండూరు, కోలను పల్లి గ్రామాలలో శుక్రవారం వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి రత్నకుమార్ పాల్గొని మాట్లాడుతూ నూనె గింజలు పంటలు వేసే ముందు భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని తద్వారా ఎరువుల వినియోగ శాతాన్ని తగ్గించుకోవచ్చని అన్నారు.అనంతరం జాతీయ ఆహార భద్రత కమిషన్ కన్సల్టెంట్ సారంగపాణి మాట్లాడుతూ పత్తి, మొక్కజొన్న, వరి పంటలలో విత్తన శుద్ధి చేయాలని తద్వారా వ్యాధులు వచ్చే అవకాశం కొంతమేర తగ్గించుకోవచ్చని తెలిపారు.స్వల్పకాలిక విత్తనాలను వాడడం ద్వారా పంట దిగుబడి సమయం తగ్గించుకోవచ్చని, జీలుగా, పిల్లి పెసర వంటి పంటలను పెంచడం ద్వారా భూసారాన్ని పెరుగుతుందని అన్నారు.అనంతరం మత్స్య శాస్త్రవేత్త డా..గణేష్ మాట్లాడుతూ చేపల పెంపకం కు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి మత్స్య సంపద కిసాన్ యోజన పథకాన్ని వినియోగించుకొని రైతులు చేపల పెంపకం మరియు చేపల విలువ ఆధారిత ఉత్పత్తుల అవుట్లెట్స్ సబ్సిడీ రూపంలో పొందవచ్చని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి వీరభద్రం, పశువైద్యాధికారి డాక్టర్ సుధారాణి , వ్యవసాయ విస్తరణ అధికారి సాయి,భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. పి. రత్నకుమార్, డాక్టర్ కే.బి. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దంపతులు



**సత్తుపల్లి/మే30(జర్నలిస్ట్ వార్త):**



స్థానిక విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ పసుపులేటి నాగేశ్వరరావు, ఉమామహేశ్వరి దంపతుల కూతురు పసుపులేటి కావ్య వివాహము గంపలగూడెం మండలం గాదేవారిగూడెంకు చెందిన కరకుల మహేష్ తో ఈనెల 23న సత్తుపల్లిలో జరిగింది. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి, దయానంద్ దంపతులు శుక్రవారం మధ్యాహ్నం స్థానిక రాజీవ్ రోడ్డులో నివాసముంటున్న నాగేశ్వరరావు స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులు కావ్య, మహేష్ దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సృజన, లైవ్ స్వచ్ఛంద సంస్థ ల నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ, బొల్లేపల్లి మధుసూదన రాజు, నీలాద్రిశ్వర ఆలయ ట్రస్ట్ డైరెక్టర్ రామిశెట్టి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం జిల్లాలో 17 మంది మావోయిస్టుల లొంగుబాటు



**కొత్తగూడెం/మే30(జర్నలిస్ట్ వార్త):**మావోయిస్టుల కోసం తెలంగాణ – ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని అడవుల్లో భద్రతా దళాలు మావోయి స్టులు సంచరించిన స్థావరా లను అణువు అణువు జల్లెడ పడుతున్నాయి. ఇటీవల కర్రే గుట్టలు, నారాయణపూర్, మాడ్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌం టర్‌లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావుతో సహా పదుల సంఖ్యలో మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లొంగిపోయిన మావోయిస్టులకు తక్షణ ఆర్థిక సాయం చేస్తామని, జీవనోపాధి కల్పిస్తామని హామీ ఇస్తున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. శుక్రవారం కొత్తగూడెంలో మొత్తం 17 మంది మావో యిస్టులు ఎస్పీ రోహిత్ రాజు ఎదుట లొంగిపోయా రు. అందులో ఆరుగురు మహిళలు కూడా ఉన్నారు. అయితే, లొంగిపోయిన వారంతా బీజాపూర్, సుక్మా జిల్లాలకు చెందిన మావోయి స్టులుగా పోలీసులు గుర్తించారు. అనంతరం ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.. జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులకు వసతులు కల్పిస్తామని, వారి భవిష్యత్తుకు పూర్తి హామీ ఇస్తున్నామని ప్రకటించారు.

# శ్వాస మీద ధ్యాస కోసం యోగా చేయాలి

**రాయపర్తి/మే30(జర్నలిస్ట్ వార్త):**




శ్వాస మీద ధ్యాస కోసం యోగ సాధన చేయాలని ఆయుష్ డాక్టర్ లు గజవెల్లి ఉషారాణి అన్నారు.యోగా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర ఆయూష్ విభాగం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న యోగ మాసోత్సవాలలో శుక్రవారం గవర్నమెంట్ ఆయూష్ డిస్పెన్సరీ–సన్నూరు సారథ్యంలో మండల కేంద్రంలో యోగ నిద్రపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనునిత్యం యోగా సాధన చేయడం వల్ల ప్రజలకు మానసిక, శారీరక ఆరోగ్యంతో పాటు ప్రశాంతత చేకూరుతుందన్నారు.ఆయూష్ వైద్య సేవలను మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఆయూష్ డిపార్ట్‌మెంట్ నేతృత్వంలో ప్రజా అవగాహన సదస్సులు, కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ శ్రీలక్ష్మి, యోగా శిక్షకులు విష్ణు, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లకి బ్యాంక్ గ్యారెంటీ తప్పని సరి

- తూకంలో పారదర్శకత ఉండేలా చూడాలి
- మిల్లింగ్ చేసిన బియ్యాన్ని శుభ్రంగా గోదాంలో నిల్వ చేయాలి
- నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి
- రైస్ మిల్లర్లతో వరంగల్ జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం



**వరంగల్/మే 30(జర్నలిస్ట్ వార్త):**
వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి శుక్రవారం రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 83 రైస్ మిల్లులు ఉన్నాయన్నారు. వాటిలో 160214 ఎంటిఎస్ ధాన్యాన్ని నిలువ చేయడం జరిగిందన్నారు.రైస్ మిల్లర్లకి బ్యాంక్ గ్యారెంటీ తప్పని సరి అని, తూకంలో పారదర్శకత ఉండేలా చూడాలని, బియ్యం మిల్లింగ్ సమయంలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని అన్నారు. మిల్లింగ్ చేసిన బియ్యాన్ని శుభ్రంగా ఉండే విధంగా గోదాంలో నిల్వ చేయాలని అన్నారు. మిల్లింగ్ కెపాసిటీని బట్టి ధాన్యాన్ని దించుకోవాల్సిందిగా మిల్లర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డిసిఎస్ఓ కిష్టయ్య సంబంధిత మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ వేడుకలు అట్టహాసంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





**ఖమ్మం/మే30(జర్నలిస్ట్ వార్త):**
జూన్ 2న జరుగనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేలా ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జూన్ 2న నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లను పరిశీలించారు. వాతావరణ పరిస్థితులను బట్టి తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు వేదికను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, ఆకర్షణీయంగా ఉండాలని తెలిపారు. వేడుకలకు సౌండ్ సిస్టం ఏర్పాటు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండాలని, విఐపి, ప్రజలకు, విద్యార్థులకు గ్యాలరీలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా ఆహ్వానం అందాలని అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి మినట్ టు మినట్ ప్రోగ్రాం షెడ్యూల్ తయారు చేసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందనం స్వీకరణ, జాతీయ పతాకావిష్కరణ, తెలంగాణ గీతం ఆలాపన, ముఖ్య అతిథి సందేశం, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలపై శకటాల ప్రదర్శన, పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, స్టాల్స్ సందర్శన పక్కాగా ప్లాన్ చేసుకోవాలని అన్నారు.అవతరణ వేడుకలకు వచ్చే ప్రజలకు, పిల్లలకు ఎండ తగలకుండా పూర్తి స్థాయిలో టెంట్ వేయాలని, ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని అన్ని గ్యాలరీ లలో వేడిని తట్టుకునేలా కూలర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వర్షాభావ పరిస్థితులు ఉంటే అందుకు తగ్గ ముందస్తు చర్యలు తీసుకోవాలని వివరించారు. వి.ఐ.పి లకు ప్రత్యేకంగా రిఫ్రెష్మెంట్, స్నాక్స్ ఏర్పాటు చేయాలని, వేడుకలకు వచ్చే ప్రజలకు కూడా రిఫ్రెష్మెంట్ ఏర్పాటు చేయాలని, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు, ప్రెస్ గ్యాలరీ, త్రాగునీరు, పండ్లు ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ శాఖల ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పని సరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో పద్మశ్రీ, పోలీస్ అడ్మిన్ ఆర్ఐ కామరాజు, అర్బన్ తహసిల్దార్ సైదులు, ఆర్ఐ వహీద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు పంచాయతీ ఇప్పుడు మున్సిపాలిటీ



**కల్లూరు/మే30(జర్నలిస్ట్ వార్త):**
కల్లూరు గ్రామపంచాయతీ శుక్రవారం నుంచి మున్సిపాలిటీగా మార్పు చెందినట్లు అధికారిక ఉత్తర్వులు వచ్చాయని ఏవో నాగేశ్వరరావు తెలిపారు. పుర పరిధిలోని కల్లూరు, కప్పల బంధం, హనుమాన్ తండా, తూర్పులోకారం, పడమటిలోకారం, పుల్లయ్య బంజర ,కృష్ణయ్య బంజర, వాత్యా నాయక్ తండ పంచాయతీలు ఉంటాయన్నారు. మధిర ఎంసీ ఏ సంపత్ కుమార్ కల్లూరు ఇన్చార్జి కమిషనర్ గా, ఇల్లందు ఎంసీ శ్రీకాంత్ కల్లూరు స్పెషల్ ఆఫీసర్ గా రానున్నట్లు వెల్లడించారు.

## యోగ తో ఒత్తిడి, ఆందోళన దూరం



**రాయపర్తి/మే30(జర్నలిస్ట్ వార్త):**యోగ సాధనతో ఒత్తిడి ఆందోళనను దూరం చేయొచ్చుని,ద్యానం ద్వారా ఒత్తిడి ని తగ్గించుకొని మనస్సును ప్రశాంతంగా ఉంచవచ్చని ఆయుష్ డాక్టర్ కొండూరి రవీందర్ అన్నారు.ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో యోగ నిద్ర పై అవగాహన కల్పించారు. ఆయుష్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ శ్రీలక్ష్మి, విష్ణు కల్పన తదితరులు పాల్గొన్నారు.

# మోదుగు ఆశీర్వాదంకు నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల నాయకులు

**తల్లాడ/మే30(జర్నలిస్ట్ వార్త):**



తెలంగాణ తొలి ఉద్యమకారుడు, ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామానికి చెందిన మోదుగు ఆశీర్వాదం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కె.వి కృష్ణారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లాల చైర్మన్ పసుపులేటి నాసరయ్య శుక్రవారం హాజరై ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆశీర్వాదం తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలు గురించి వారు కొనియాడారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో ఉద్యమకారుల వైరా నియోజక వర్గ ఇన్చార్జి డాక్టర్ మాదినేని సత్యనారాయణ, వైరా టౌన్ వైస్ ప్రెసిడెంట్ పోశం శ్యామ్ కుమార్, శ్రావణ్, తల్లాడ మండల ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు రావుల గోపి గౌడ్, ఉద్యమకారులు నార పోగు ప్రసాద్ ,రవి, తేలపుట్ల నారాయణ, తేలపుట్ల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం



**పర్వతగిరి/మే30(జర్నలిస్ట్ వార్త):**
మండల కేంద్రంలో ని జెడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల లో విద్యార్థులను చేర్పించే బాధ్యత, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మండలంలోని యువజన సంఘాలు బాధ్యత తీసుకోవాలని కోరారు. అన్ని మౌలిక వసతులను కలిగి ఉన్న మరియు ఉన్నత విద్యార్హతలు అపారమైన అనుభవాన్ని కలిగి ఉన్న ఉపాధ్యాయ బృందం విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి మరియు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ విద్యా సంవత్సరం నుండి మన జెడ్ పి ఎస్ ఎస్ పర్వతగిరి పాఠశాలలో బట్టీ విధానం కాకుండా విద్యార్థులకు ఐ ఎఫ్ పి బి ల ద్వారా డిజిటల్ విద్యాబోధన ఉంటుందని ఈ విధానం వల్ల విద్యార్థులు విషయాన్ని సులభంగా నేర్చుకుంటారని తెలిపారు. దీనిని మన మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశానికి తల్లిదండ్రులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు కే శ్రీధర్, బైరి తిరుపతి, అయిత రమేష్, శాంతికిరణ్ మేడం పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చెయ్యాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





**గణపురం/మే30(జర్నలిస్ట్ వార్త):**
శుక్రవారం గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, గణపురం మండలం బుర్రకాయల గూడెంలోని ధనలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి పరిశీలించారు.
మొదటగా లక్ష్మారెడ్డిపల్లెలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యపు తేమ శాతాన్ని పరిశీలించి నిర్దేశిత శాతం తేమ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. గణపురం మండలం బుర్రకాయలగూడం వద్ద ధనలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్ ని పరిశీలించి మిల్లర్ తో మాట్లాడారు.రైతులకు ఇబ్బందులు కలకుండా వాహనాల ద్వారా వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే దిగుమతి చేసుకోవాలని, అందుకు తగినంత మంది హమాలీలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. తేమ శాతాన్ని పరిశీలించాలని రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని ప్రతి రైస్ మిల్లు వద్ద రెవెన్యూ శాఖ అధికారులు ఏర్పాటు చేసి దాన్యం వాహనాలు రోజుల తరబడి ఉంచొద్దని తక్షణమే దిగుమతి అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.శుక్రవారం వరకు 12,319 మంది రైతుల నుండి 74,425 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు జరిగినట్లు తెలిపారు. గత సంవత్సరం ఈ సీజన్ లో 43,990 మెట్రిక్ టన్నులు కొనుగోలు జరిగిందని గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరం ఎక్కువ మొత్తంలో ధాన్యం కొనుగోలు జరిగినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు విలువ 172.66 కోట్లు కాగా ఇప్పటి వరకు 79.68 కోట్లు చెల్లింపులు జరిగాయని అన్నారు. గత సంవత్సరం ఈ సీజన్ నాటికి కొనుగోలు చేసిన దానికంటే ఈ సీజన్ లో 30435 మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా కొనుగోలు జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, సహకార అధికారి వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చింతచిగురు తప్పక తినాల్సిందే.!

**సత్తుపల్లి/మే30(జర్నలిస్ట్ వార్త):**
చింతచిగురు సీజన్‌లో అందుబాటులో ఉంది. ఇది వాపులు, నొప్పులు తగ్గిస్తుంది, జీర్ణక్రియకు మద్దతు ఇస్తుంది, షుగర్ నియంత్రణలో సహాయపడుతుంది. విటమిన్ సి పుష్కలంగా ఉండి రోగనిరోధక శక్తిని పెంచుతుంది.వంటల్లో రుచిని పెంచే చింతపండు గురించి అందరికీ తెలిసిందే. అయితే దీని కాయలాగే చింతచిగురు కూడా ఆరోగ్యానికి మేలు చేసే అద్భుతమైన పదార్థం. ఇప్పుడు చింతచిగురు సీజన్ కాబట్టి ఇది సులభంగా లభిస్తోంది. పల్లెప్రాంతాల్లో ఈ ఆకుల్ని విరివిగా వాడుతుంటారు.పప్పులు, పచ్చడులు, పులిహోరలు, మాంస వంటకాల్లో చింతచిగురు వాడితే అదిరిపోయే రుచి వస్తుంది. రుచి మాత్రమే కాదు, చింతచిగురులో ఎన్నో ఔషధ గుణాలున్నాయని ఆయుర్వేదం చెబుతోంది.

నొప్పులు, వాపులపై చింతచిగురు ప్రభావం చింతచిగురులో సహజ యాంటీ ఇన్‌ఫ్లామేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరంలోని వాపులు, కండరాల నొప్పులు, జాయింట్ పైన వచ్చే బెణుకులను తక్కువ చేస్తాయి. ఈ ఆకులను మెత్తగా నూరి గాయాలపై పూతలా వేసినా ఉపశమనం లభిస్తుంది. చర్మానికి తగలే వైరల్, ఫంగల్ ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంలో కూడా ఇవి సహాయపడతాయి. జీర్ణక్రియకు అద్భుత మద్దతు చింతచిగురులో ఫ్లేవనాయిడ్స్, పాలిఫెనాల్స్ వంటి



యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నాశనం చేస్తూ కణజాలాన్ని రక్షిస్తాయి. పేగుల పని తీరును మెరుగుపరుస్తాయి. అందుకే మలబద్ధకం, అజీర్తి వంటి సమస్యలకు ఇది సహజ పరిష్కారం. అంతేకాదు, తినే ఆహారం సరిగ్గా జీర్ణమై ఆకలి బాగా పెరుగుతుంది. దీని వలన బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది ఉపయోగకరంగా మారుతుంది.

### షుగర్ పేషంట్లకు వరం
చింతచిగురు డయాబెటిస్ ఉన్నవారికి అమోఘమైన సహాయకారిగా మారుతుంది. ఇది రక్తంలోని గ్లూకోజ్ స్థాయిని నియంత్రణలో ఉంచడంలో తోడ్పడుతుంది. శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించేందుకు సహకరిస్తుంది. దీనివల్ల షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి.

### జ్వరం, దగ్గు, జలుబుకి సహజ ఔషధం
పూర్వ కాలంలో పెద్దలు జ్వరం వచ్చినప్పుడు చింతచిగురు సూప్ తాగేవారు. అది శరీరంలోని వేడిని తగ్గించి త్వరగా కోలుకునేలా చేస్తుంది. శ్వాస సంబంధిత ఇబ్బందులు, దగ్గు, జలుబు వంటి వాటికి ఇది ఉపశమనాన్ని ఇస్తుంది. ఊపిరితిత్తుల్లో వాపును తగ్గించే గుణం దీనిలో ఉంది.

### రోగనిరోధక శక్తిని పెంచే విటమిన్ సి
చింతచిగురులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీర రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. వైరల్, బ్యాక్టీరియల్ సంక్రమణల నుంచి రక్షణ కలిగిస్తుంది. చిన్నాపెద్దా అందరూ దీన్ని తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది.

ఇప్పుడు చింతచిగురు సీజన్ నడుస్తోంది. మార్కెట్లలో, పల్లెల్లో దీనిని సులభంగా దొరకజేయొచ్చు. ఈ చింతచిగురును మీ దైనందిన ఆహారంలో భాగం చేసుకుంటే రుచి తో పాటు ఆరోగ్య ప్రయోజనాలు అనేకం అందుతాయి. కాబట్టి ఈ సీజన్‌ను వదులుకోకుండా చింతచిగురును ఉపయోగించండి.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించాలి





**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి/మే30(జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లుకు సంబంధించి శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సమాచార, డిఆర్డీఏ, సంక్షేమ, అటవీ, ఉద్యాన, వ్యవసాయ తదితర శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అమరవీరుల స్తూపం, డా బిఆర్ అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలను పూలతో అందంగా ముస్తాబు చేయాలని సూచించారు. వేడుకలకు సంబంధించి ప్రోటోకాల్ పాటిస్తూ అతిథులు కూర్చోడానికి షామియానాలు, కుర్చీలు, సురక్షిత మంచినీరు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉద్యాన, ఆర్ అండ్ బి శాఖల అధికారులు స్టేజ్ ఏర్పాట్లు చేయాలన్నారు, జిల్లా ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని డిపిఆర్వోను ఆదేశించారు. అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో పాటు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల చే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డిపిఆర్వో ను, డీఈఓను కలెక్టర్ ఆదేశించారు. వేడుకల సందర్భంగా అంబులెన్సులు, అత్యవసర వైద్య కేంద్రం, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు. మైదానంలో పారిశుద్ధ్య.కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. వేడుకలకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్డిఓ కార్యక్రమాలు ఆసాంతం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రజాకార్, పుష్ప-2 సినిమాలకు అవార్డులను తిరస్కరించాలి

**రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను కించపరిచే సినిమాలకు అవార్డులా..?**

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

**హనుమకొండ/మే30(జర్నలిస్ట్ వార్త):**
రజాకార్ సినిమాకు, పుష్ప-2 సినిమాలో స్మగ్లర్ పాత్ర పోషించిన అల్లు అర్జున్ కు ఇచ్చిన గద్దర్ అవార్డులను తిరస్కరించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి అధ్యక్షతన జరిగిన సిపిఐ జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం ముగింపు సమావేశంలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను అవమానపరుస్తూ తీసిన రజాకార్ సినిమాకు ఉత్తమ చారిత్రక వారసత్వ సినిమా అవార్డు ఇవ్వడం సిగ్గు చేటైన చర్య అన్నారు. నాడు సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిందని, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, జమీందారులకు, జాగిర్దార్లకు వ్యతిరేకంగా భూమి పంచాలని, వెట్టిచాకిరి నుండి విముక్తి కావాలని నినాదంతో, బాంచన్ కాల్మొక్త అనే బానిస బతుకులు పోవాలని సాగిన పోరాటాన్ని హిందువులకు, ముస్లింలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంగా వక్రీకరిస్తూ తీసిన రజాకార్ సినిమాకి ఉత్తమ చారిత్రక వారసత్వ సినిమా అవార్డు రావడం సిగ్గుచేటు అని అన్నారు. ఆనాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి, 10 లక్షల ఎకరాల భూములను పంచిపెట్టిన చరిత్ర ఎర్రజెండా పార్టీకి దక్కిందన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ పటేల్ సైన్యాలతో గ్రామాలపై పడి ప్రజలపై దాడి చేసి చంపించారని, నేడు అదే తీరుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తూ తీసిన సినిమాలకు ఉత్తమ సినిమా




అవార్డులు ఇవ్వడం అమరవీరులను అవమానపరచడమే అన్నారు. అలాగే సమాజంలో విష సంస్కృతిని పెంచి పోషించే విధంగా ఎర్ర చందనం స్మగ్లర్ పాత్రలో నటించిన అల్లు అర్జున్ కు ఉత్తమ నటుడి అవార్డు ఇవ్వడం సరికాదని, ఇలాంటి పాత్రలకు గద్దర్ పేరుతో అవార్డు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నదని ప్రశ్నించారు. అలాగే మూఢనమ్మకాలను అశాస్త్రీయ భావజాలాన్ని పెంపొందిస్తూ వచ్చిన కల్కి సినిమాకి కూడా ఉత్తమ సినిమా అవార్డు రావడం భారత సమాజాన్ని మూఢ విశ్వాసాలవైపు తీసుకెళ్లడమేనని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ కు వంతపాడే సినిమాలకి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవార్డు ఇవ్వడం ఏంటని విమర్శించారు.ఇలాంటి సినిమాలకు అవార్డుల ప్రకటన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, రాష్ట్ర సమితి సభ్యురాలు మంద సదాలక్ష్మి, ఎన్. అశోక్ స్టాలిన్,డాక్టర్ మార్క శంకర్ నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, కార్యవర్గ సభ్యులు మంచాల రమాదేవి, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్, జక్కు రాజు గౌడ్, బత్తిని సదానందం, కొట్టెపాక రవి, నకీర్త ఓదెలు, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, వేల్పుల సారంగపాణి, రాజ్ కుమార్, కామెర వెంకట రమణ, యేషబోయిన శ్రీనివాస్, దుప్పటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రణాళికలు

**- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కృషి**

**- యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు**



**వర్ధన్నపేట/మే 30(జర్నలిస్ట్ వార్త):**
వర్ధన్నపేట నియోజకవర్గానికి 200 వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కావడానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కృషి చేశారని శుక్రవారం యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గానికి అత్యాధునిక సదుపాయాలతో కూడిన స్కూళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయడం గర్వకారణం అన్నారు. గత ప్రభుత్వాలు నియోజకవర్గ అభివృద్ధి పట్ల విద్యారంగ అభివృద్ధి పట్ల పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ స్టాండర్స్ తో అత్యున్నత ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. పేద, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉన్నతమైన నాణ్యమైన విద్యను అందించాలని ఆలోచన చేసిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు శాసనసభ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే రాష్ట్రంలో 58 నియోజకవర్గాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు మంజూరు కాగా అందులో భాగంగానే వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరవతో వర్ధన్నపేట నియోజకవర్గం కూడా రూపాయలు 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు కావడం జరిగిందని తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రైవేట్ విద్యా రంగంలోనే కాదు దేశంలో ఎక్కడ లేవని తెలిపారు.

# రైతులు పంట మార్పిడి చేయాలి

**శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న**




**ధర్మసాగర్/మే30(జర్నలిస్ట్ వార్త):**
రైతులు ప్రతి పసల్ పంట మార్పిడి చేయాలని అక్క దిగుబడులు వస్తాయని డాక్టర్ శాస్త్రవేత్త రాజన్న అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని మల్లక్ పల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది కేవీకే మామునూరు ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్‌కార్యక్రమం మలక్ పల్లి గ్రామంలో జరిగింది జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ న్.రాజన్న, మాట్లాడుతూ ప్రధాన శాస్త్రవేత్త రైతులకు 2025 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ముందస్తు వ్యవసాయ మరియు పాడీపశువుల కు సంబంధించిన ప్రణాళికను మరియు ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలను రైతులకు వివరించారు. ప్రతి ఒక రైతు ఈ యొక్క సూచనలను పాటించుతు అధిక లాభాలు చేకూర్చుకోవాలని కోరారు.డాక్టర్ సురేష్ ప్రధాన శాస్త్రవేత్త, నునె గింజల పరిశోధనా సంస్థ, హైదరాబాద్ వారు మాట్లాడుతూ వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం గురించి చర్చించి వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు . రైతులు ఒకే పంట బదులుగా వివిధ రకాల పంటలను సాగు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవాలి, వరి, మొక్కజొన్న పత్తితో పాటుగా వివిధ రకాల నూనె గింజల పంటలు ఆముదం, నువ్వులు, కుసుమ పప్పు దినుసులను సాగు చేసుకోవాలి. సస్యరక్షణకు ట్రైకోడెర్మా వంటి జీవ నియంత్రిక కారకాలను వినియోగించడం ద్వారా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. జీవన ఎరువులను వీరి వీరిగా వినియోగించాలి. మండల్ అగ్రికల్చర్ విస్తరణ అధికారి కల్యాణ్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు పాటించవలసిన యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేయడం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ జె సాయి కిరణ్, పశువైద్య శాస్త్రవేత్త వివిధ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు వివరించడం జరిగినది. కార్యక్రమం చివరలో రైతుల యొక్క సమస్యలకు శాస్త్రవేత్తల బృందం సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మలక్ పల్లి గ్రామ ప్రజలు మరియు శాస్త్రవేత్తలు సురేష్, సాయికిరణ్, ఎఈఓ కల్యాణ్, కరుణాకర్, గ్రామ కార్యదర్శి అనుపమ, విజయ డైరీ సూపర్వైజర్ రఘు, శోభ, పశు వైద్య సహచరులు ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూన్‌లో బ్యాంకులకు 12 రోజులు సెలవులు




హైదరాబాద్:,**మే 29(జర్నలిస్ట్ వార్త):**
రేపటి నుంచి జూన్ ప్రారంభం కానుంది. ఈ నెలలో వివిధ రాష్ట్రాలు, నగరాల్లో మొత్తం 12 రోజులు బ్యాంకులకు సెలవు ఉన్నాయి. 5 ఆదివారాలు, రెండో, నాలుగో శనివారాలతో పాటు వివిధ ప్రదేశాలలో 5 రోజులు బ్యాంకులు మూసివేయనున్నారు. జూన్ నెల సెలవులతో ప్రారంభమవుతుంది. జూన్ 1 ఆదివారం సెలవు ఉంది. బ్యాంకు సెలవులు ఉన్నప్పటికీ ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఎటిఎం ద్వారా డబ్బు లావాదేవీలు చేయవచ్చు లేదా ఇతర పనులు చేసుకోవచ్చు.ఈ సౌకర్యాలు బ్యాంకు సెలవుల వల్ల ప్రభావితం కావు. కేరళలో జూన్ 6 నుండి 8 వరకు వరుసగా 3 రోజులు బ్యాంకులలో ఎటువంటి లావాదేవీలు ఉండవు. జూన్ 6న ఈద్-ఉల్-అజా, జూన్ 7న బక్రీద్, జూన్ 8న ఆదివారం కారణంగా బ్యాంకులు మూసివేస్తారు. ఒడిశా-, మణిపూర్‌లో జూన్ 27 నుండి 29 వరకు, మిజోరంలో జూన్ 28 నుండి 30 వరకు బ్యాంకులు వరుసగా మూడు రోజులు మూసివేయనున్నారు.

# పంజాబ్ బ్యాటింగ్ పై
# దిగ్గజ క్రికెటర్ మండిపాటు



ఐపీఎల్ క్వాలిఫయర్ 1 రంజుగా సాగుతుందని ఆశించిన అభిమానులకు నిరాశే ఎదురైంది. లీగ్ దశలో తిరుగులేని విజయాలతో దూసుకెళ్లి, టాప్ పొజిషన్ లో నిలిచిన పంజాబ్ కింగ్స్ .. తమ పాత తరహా ఆటనే మరోసారి పునరావృతం చేసింది. ముఖ్యంగా నిర్లక్ష్య పూరిత బ్యాటింగ్ ప్రదర్శనతో నిరాశ పరిచింది. తాజాగా పంజాబ్ బ్యాటర్ల శైలిని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ తూర్పార పట్టాడు. క్వాలిఫయర్ 1 లాంటి మ్యాచ్ లో ఇలాంటి బ్యాటింగ్ ప్రదర్శనను అస్సలు ఎక్స్పెక్ట్ చేయలేదని వాపోయాడు. తమ షాట్లతో బ్యాటర్లు సూసైడ్ లాంటి ఆటతీరును ప్రదర్శించాడని ధ్వజమెత్తాడు. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ 14.1 ఓవర్లలో 101 పరుగులకు ఆలౌటవగా, ఆర్సీబీ కేవలం పది ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి 106 పరుగులు చేసి ఫైనల్లోకి అర్హత సాధించింది. ఈ టోర్నీలో ఆర్సీబీ నాలుగోసారి ఫైనల్ కు చేరగా, 9 ఏళ్ల తర్వాత ఈ ఘనతను సాధించింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ బౌలర్లు అనవసరమైన దూకుడు షాట్లతో వికెట్లు పారేసుకున్నారు. ఆరంభంలో యువ ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య నేరుగా ఫీల్డర్ చేతుల్లోకి బంతిని కొట్టడంతో ప్రారంభమైన వికెట్ల పతనం అలా అలా సాగుతూనే ఉంది. ముఖ్యంగా ప్రభ్ సిమ్రాన్ సింగ్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, జోష్ ఇంగ్లీస్ పేసర్ల బౌలింగ్ లో స్లాగ్ షాట్లకు ప్రయత్నించి వికెట్లు పారేసుకున్నారు. నిజానికి నాలుగో ఓవర్లోనే రెండు వికెట్లు కోల్పోయన దశలో బాధ్యతా రహితమైన షాట్ ఆడి, శ్రేయస్ వికెట్ పారేసుకున్నాడని గావస్కర్ మండిపడ్డాడు. ఇక సుయాశ్ శర్మ సంధించిన గూగ్లీలను రీడ్ చేయడంలో విఫలమైన బ్యాటర్లు వికెట్లు పారేసుకున్నారు. ఈ మ్యాచ్ లో చెరో మూడు వికెట్లతో జోష్ హేజిల్ వుడ్, సుయాష్ సత్తా చాటారు. ఇక అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనకు గాను సుయాశ్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. టేబుల్ టాపర్ గా నిలిచి, టాప్-2లో ప్లేస్ దక్కించుకున్నందుకుగాను పంజాబ్ కు ఫైనల్ చేరేందుకు మరో చాన్స్ దక్కనుంది. జూన్ 1న జరిగే క్వాలిఫయర్ 2లో విజయం సాధిస్తే, ఎంచక్కా ఫైనల్ కు చేరుకోవచ్చు. అక్కడ ఆర్సీబీతో ప్రతీకార మ్యాచ్ ఆడొచ్చు. ఐపీఎల్లో ప్లే ఆఫ్ మ్యాచ్ ల ద్వారా టాప్ -2లో నిలిచిన జట్లకు ఫైనల్ చేరేందుకు రెండు అవకాశాలు ఉంటాయి. ఈ అవకాశాన్ని అయినా సద్వినియోగం చేసుకోవాలని పంజాబ్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఇక ఈనెల 30న అంటే శుక్రవారం జరిగే ఎలిమినేటర్ మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టు.. క్వాలిఫయర్ 2కి అర్హత సాధిస్తుంది. అక్కడ పంజాబ్ తో మ్యాచ్ ఆడుతుంది. ఏదేమైనా అద్భుత ఆటతీరుతో ప్లే ఆఫ్స్ కు చేరిన పంజాబ్.. ఇలా చెత్త ఆటతీరుతో క్వాలిఫయర్ 1లో ఓడిపోవడం ఆ జట్టు అభిమానులను బాధిస్తోంది. మరోవైపు సునాయసంగా క్వాలిఫయర్ 1ను క్లియర్ చేసి, నాలుగో సారి ఫైనల్ కు చేరిన ఆర్సీబీని చూసి, ఆ జట్టు అభిమానులు ఫుల్ పార్టీ మూడ్ లోకి వెళ్లి పోయారు.



# చేపలు పడుతూ ఎంజాయ్ చేస్తున్న మహి

ఐపీఎల్ 2025 (ఇండియన్ ప్రీమియర్ లీగ్) నుండి చెన్నై సూపర్ కింగ్స్ జట్టు నిష్క్రమించిన సంగతి తెలిసిందే. అనంతరం కెప్టెన్ కూల్ మహేంద్ర సింగ్ ధోని తన స్వస్థలం రాంచీకి వెళ్లాడు. ఇప్పుడు మహికి సంబంధించి ఫొటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. తన ఫాం హౌజ్ లో ధోనీ చేపలు పడుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో ప్రత్యక్షమయ్యాయి. అయితే ధోనీ ఐపీఎల్ నుంచి నిష్క్రమించిన తర్వాత తన రిటైర్మెంట్ గురించి ఎదురైన ప్రశ్నకు సమాధానం ఇస్తూ..తాను రాంచీకి వెళ్తానని అక్కడే చాలా సమయం గడుపుతానంటూ చెప్పుకొచ్చాడు. అన్నట్లుగా ధోనీ రాంచీలోని తన ఫాంహౌజ్ కు వెళ్లాడు. ధోనీకి కాస్త సమయం దొరికితే చాలు తన ఫాంహౌజ్ లో వాలిపోతుంటాడు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఐపీఎల్ నుంచి నిష్క్రమించగానే, మహేంద్ర సింగ్ ధోని రిటైర్మెంట్ గురించి చర్చ చాలా తీవ్రంగా మారింది. ధోనీ తన రిటైర్మెంట్ ప్రకటిస్తాడని అందరూ అనుకున్నారు. అయితే, ఇప్పటివరకు అలాంటి అధికారిక సమాచారం ఏదీ బయటకు రాలేదు. పదవీ విరమణ విషయంపై ధోని మాట్లాడుతూ... రాబోయే 4-5 నెలలు వేచి ఉండి కష్టపడి పనిచేస్తానని చెప్పాడు. దీని తర్వాతే ఏదైనా నిర్ణయం తీసుకుంటానని తెలిపాడు.

# క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి మోడీ అభినందనలు

### పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో సహా మోడీతో భేటీ



ప్రధాని మోడీని యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ కలిశారు. పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో కలిసి వైభవ్ సూర్యవంశీ.. మోడీని కలిశారు. చిన్న వయసులో రాజస్థాన్ రాయల్స్ తరపున ఐపీఎల్‌లో ఆడిన వైభవ్ సూర్యవంశీ రికార్డులు సృష్టించాడు. దేశ వ్యాప్తంగా సీనియర్ క్రికెటర్ల నుంచి, ప్రముఖుల నుంచి ప్రశంసలు అందాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ప్రధాని మోడీ ఎక్స్ ట్విట్టర్‌లో ఫొటోలు పోస్ట్ చేశారు. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 2025 ఐపీఎల్‌లో మెరుపులు సృష్టించాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడి సరికొత్త చరిత్ర సృష్టించాడు. గతేడాది జెద్దాలో జరిగిన మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ రూ.1.1 కోట్లకు కొనుగోలు చేసింది. అప్పుడు వైభవ్ వయసు కేవలం 13 సంవత్సరాలు. ఏప్రిల్ 19న జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌తో ఐపీఎల్‌లోకి ఎంట్రీ- ఇచ్చాడు. శార్దూల్ ఠాకూర్ వేసిన మొదటి బంతికే సిక్స్ కొట్టి సూపర్ అనిపించుకున్నాడు. ఇక అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడలేదు. వరుసగా జరిగిన ఏడు మ్యాచ్‌ల్లో మెరుపులు సృష్టించాడు. 36 సగటు-తో 252 పరుగులు, 206.55 స్ట్రయిక్ రేట్‌తో యశస్వి జైస్వాల్‌తో బలమైన ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈక్రమంలో ప్రధాని మోడీ సూర్యవంశీని అభినందించారు. మంచి భవిష్యత్ ఉందని, ఇలాగేముందుకు సాగాలని ఆకాంక్షించారు.



# నెంబర్‌వన్‌ను చిత్తుచేసి..సెమీస్‌కు సాత్విక్ జోడీ

### సింగపూర్ ఓపెన్ బ్యాడ్మింటన్

సింగపూర్: డబుల్స్ టాప్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ శెట్టి ఈ సీజన్‌లో తొలి టైటిల్ దిశగా ముందడుగు వేసింది. సింగపూర్ ఓపెన్‌లో ప్రపంచ నెంబర్‌వన్ ర్యాంక్ జోడీని చిత్తుచేసి సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో 27వ ర్యాంకరైన భారత ద్వయం 21-17, 21-15తో గో జీ ఫీ/నూర్ ఇజుద్దీన్ (మలేసియా)పై గెలుపొందింది. భారత జంట సెమీస్‌లో మలేసియాకే చెందిన మూడోసీడ్ ఆరోన్ చియా/సో వూయి యిక్‌తో అమీతుమీ

# ముంబై ముందుకు

### క్వాలిఫయర్-2కు అర్హత
### రోహిత్ హాఫ్ సెంచరీ
### పోరాడిన సాయి సుదర్శన్
### గుజరాత్ ఇంటికి



ముల్లన్‌పూర్: ఆల్‌రౌండ్‌షోతో చెలరేగిన ముంబై ఇండియన్స్ క్వాలిఫయర్-2కి అర్హత సాధించింది. బ్యాటర్లు కలిసికట్టుగా కదం తొక్కడంతో పాటు బౌలర్లు కీలక సమయాల్లో వికెట్లు తీసి ప్రత్యర్థిని దెబ్బతీశారు. దీంతో శుక్రవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో 20 పరుగుల తేడాతో గెలిచింది. తద్వారా ఆదివారం పంజాబ్‌తో పోరుకు సిద్ధమైంది. ఇందులో గెలిచిన జట్టు బెంగళూరుతో ఫైనల్లో తలపడుతుంది. ఇక భారీ ఛేదనలో సాయి సుదర్శన్ (49 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్‌తో 80) అద్భుతంగా పోరాడినా అతడికి పెద్దగా సహకారం అందలేదు. లీగ్ ఆరంభం నుంచి దాదాపు టేబుల్ టాపర్‌గానే కొనసాగిన టైటాన్స్ చివరకు ప్లేఆఫ్స్ నుంచి నిష్క్రమించక తప్పలేదు. ముందుగా ముంబై 20 ఓవర్లలో 5 వికెట్లకు 228 పరుగులు చేసింది. రోహిత్ (50 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సర్లతో 81), బెయిర్‌స్టో (22 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 47), సూర్యకుమార్ (20 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్లతో 33) వేగంగా ఆడారు. ప్రసిద్ధ్, సాయి కిశోర్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 208 పరుగులు చేసి ఓడింది. సుందర్ (48), రూథర్‌ఫోర్డ్ (24) ఓ మాదిరిగా ఆడారు. బౌల్ట్‌కు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా రోహిత్ నిలిచాడు.

ాంఐఅజూ టశీతీఝుతీస 5 ంవషశీఅంం

చివర్లో తడబాటు: భారీ ఛేదనలో గుజరాత్‌కు తొలి ఓవర్‌లోనే గట్టి ఝలక్ తగిలింది. కెప్టెన్ గిల్ (1)ను పేసర్ బౌల్ట్ ఎల్బీగా వెనక్కి పంపాడు. కానీ మరో ఓపెనర్ సాయి సుదర్శన్ మాత్రం తన పోరాటాన్ని కొనసాగించాడు. కానీ విజయం ఖాయమనుకున్న దశలో కీలక వికెట్లు తీసిన ముంబై బౌలర్లు మ్యాచ్‌ను తమ వైపునకు తిప్పేశారు. ఆరంభంలో సాయి, వన్‌డౌన్ బ్యాటర్ కుశాల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. అలాగే పవర్‌ప్లేలో జట్టు 66/1 స్కోరు చేసింది. ఆ వెంటనే స్పిన్నర్ శాంట్నర్ ఓవర్‌లో కుశాల్ హిట్ వికెట్‌గా వెనుదిరిగాడు. అయితే సాయి మాత్రం ఎదురుదాడి ఆపలేదు. ఈ దశలో మ్యాచ్ గుజరాత్ వైపే కనిపించింది. కానీ బుమ్రా 14వ ఓవర్‌లో సూపర్



యార్కర్‌తో సుందర్‌ను బౌల్డ్ చేయడంతో సీన్ మారిపోయింది. అప్పటికి మూడో వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్యం జత చేరింది. ఆ తర్వాత పేసర్ గ్లీసన్ టైటాన్స్‌కు గట్టి షాక్ ఇస్తూ సుదర్శన్‌ను బౌల్డ్ చేయడంతో టైటాన్స్ చేసేదేమీ లేకపోయింది. దీనికి తోడు బుమ్రా 18వ ఓవర్‌లో 9 పరుగులే ఇవ్వడంతో సమీకరణం మరింత క్లిష్టంగా మారింది. రూథర్‌ఫోర్డ్ (24)ను బౌల్ట్ అవుట్ చేయడంతో చివ రి ఆరు బంతుల్లో టైటాన్స్‌కు 24 పరుగులు అవసరమయ్యాయి. కానీ మూడు పరుగులే రావడంతో ముంబై సంబరాల్లో మునిగింది.కలిసికట్టుగా..: టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ధనాధన్ ఆటతీరుతో హోరెత్తించింది. క్రీజులోకి దిగిన ప్రతీ బ్యాటర్ గుజరాత్ బౌలర్లపై ఆధిపత్యం చూపాడు. దీనికి తోడు వారి ఫీల్డింగ్ వైఫల్యం కూడా కలిసివచ్చింది. రికెల్టన్ స్థానంలో బరిలోకి దిగిన ఓపెనర్ బెయిర్‌స్టో తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోగా.. మరో ఓపెనర్ రోహిత్ నిలకడగా కొనసాగాడు. చివర్లో హార్దిక్ ఫినిషింగ్ టచ్ ఇవ్వడంతో భారీ స్కోరు సాధ్యమైంది. వాస్తవానికి రోహిత్ మూడు పరుగుల వద్ద ఉన్నప్పుడు కొట్జీ సులువైన క్యాచ్‌ను వదిలేశాడు. అలాగే 12 పరుగుల వద్ద కీపర్ కుశాల్ కూడా అందుకోలేకపోయాడు. అటు బెయిర్‌స్టో నాలుగో ఓవర్‌లో 6,4,6,6,4తో 26 పరుగులు రాబట్టాడు. ఇక ఆరో ఓవర్‌లో రోహిత్ 6,4,4తో పవర్‌ప్లేలో జట్టు 79 పరుగులు సాధించింది. బెయిర్‌స్టో జోరుకు ఎనిమిదో ఓవర్‌లో స్పిన్నర్ సాయికిశోర్ బ్రేక్ వేశాడు. సుదర్శన్ డైవ్ చేస్తూ క్యాచ్ అందుకోవాలనుకున్నా ఆ బంతి లక్కీగా పక్కనే ఉన్న కొట్జీ చేతుల్లో పడింది. దీంతో తొలి వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత స్పిన్నర్లు రషీద్, సాయి ఓవర్లలో రోహిత్ బౌండరీలతో ధాటిని కొనసాగించగా.. సూర్య సైతం కొట్జీ ఓవర్‌లో రెండు సిక్సర్లు బాదాడు. అదే ఓవర్‌లో సూర్య క్యాచ్‌ను కీపర్ కుశాల్ వదిలేశాడు. కానీ 13వ ఓవర్‌లో స్వీప్ షాట్‌కు వెళ్లి సూర్య అవుటయ్యాడు. అప్పటికే రెండో వికెట్‌కు 59 పరుగులు జత చేరాయి. అనంతరం డెత్ ఓవర్లలో వరుసగా రోహిత్, తిలక్ (25), నమన్ (9) వికెట్లను కోల్పోయినా.. చివరి ఓవర్‌లో కెప్టెన్ హార్దిక్ (22 నాటౌట్) మూడు సిక్సర్లతో 22 పరుగులు రాబట్టి స్కోరును 220ం దాటించాడు.

## ఏపీలో కూడా సినిమా

# అవార్డులు ప్రకటించాలి

### ప్రభుత్వాలకు మురళీమోహన్ కీలక విన్నపం



ఆంధ్రప్రదేశ్‌లో కూడా రాష్ట్ర ప్రభుత్వం సినిమా అవార్డులను ప్రకటించాలని ప్రముఖ సినీ నటుడు మురళీమోహన్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందించే గద్దర్ అవార్డుల ప్రకటన కోసం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తెలుగు సినిమాకు సంబంధించి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అవార్డులు ఇచ్చే విషయంలో ఒక అవగాహనకు రావాలని, వివాదాలకు తావివ్వకుండా వ్యవహరించాలని ఆయన హితవు పలికారు. ఒకే తెలుగు సినిమాకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ అవార్డులు ఇవ్వడం సరైన పద్ధతి కాదని మురళీమోహన్ అభిప్రాయపడ్డారు. "ఇలా చేయడం వల్ల అనవసరమైన చర్చలకు, వివాదాలకు దారితీస్తుంది. దీనికి బదులుగా, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఒక నిర్ణయానికి రావాలి. ఒక ఏడాది తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటిస్తే, మరుసటి ఏడాది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించాలి. ఈ పద్ధతి పాటించడం వల్ల ఎలాంటి సమస్యలు ఉండవు" అని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ... "తెలంగాణలో ఈ సినిమాకు, ఆంధ్రాలో ఆ సినిమాకు అవార్డు ఇచ్చారనేది వివాదానికి దారితీస్తుంది. తెలుగు సినిమాకు రెండు రాష్ట్రాలూ కావాలి. ఒక రాష్ట్రం ఎక్కువ, మరో రాష్ట్రం తక్కువ కాదు. సినిమాకు సంబంధించి తెలుగు ప్రేక్షకులంతా ఒకటే. మన సినిమాలు ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శితమవుతున్నాయి. తెలుగు సినిమాలను మనకంటే ముందు అమెరికా వాళ్లు చూస్తున్నారు" అని వివరించారు. తెలుగు సినిమా పరిశ్రమ, ప్రేక్షకుల ఐక్యతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. మురళీమోహన్ సూచనపై ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి.

# హైదరాబాదులో ఘనంగా ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం

**ఎన్టీఆర్ 102వ జయంతి....**

**ముఖ్య అతిథిగా మోహనకృష్ణ**

**సీబీజె కళావేదిక ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డుల కార్యక్రమం**

**తొలిసారిగా త్రివిధ దళాల సైనికాధికారులకు 'ఎన్టీఆర్ దేశ్ రక్షక్ అవార్డులు'**

**'ఆపరేషన్ సింధూర్'లో ప్రతిభ చూపిన అధికారులకు పురస్కారాలు**

**సీనియర్ నిర్మాతలకు ఎన్టీఆర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు**

**'నట సార్వభౌముడు' ప్రత్యేక సంచిక ఆవిష్కరణ**




విశ్వవిఖ్యాత నటుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 102వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలో సినీ రంగ ప్రముఖులతో పాటు దేశ రక్షణలో పాలుపంచుకుంటున్న సైనికాధికారులను కూడా సత్కరించడం విశేషం. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సమర్పణలో, కళావేదిక సంస్థ ఈ సీబీజె కళావేదిక ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమాన్ని ప్రసాద్ ల్యాబ్‌లో వైభవంగా నిర్వహించింది. ఈ సంవత్సరం ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని, కళావేదిక సంస్థ వ్యవస్థాపకురాలు భువన రాయవరపు నేతృత్వంలో, సీనియర్ నిర్మాత ఆర్వీ రమణమూర్తి ఆశయాలకు అనుగుణంగా 'ఎన్టీఆర్ దేశ్ రక్షక్ అవార్డులు'ను ప్రవేశపెట్టారు. దేశ సేవలో అసాధారణ ప్రతిభ కనబరిచిన త్రివిధ దళాలకు చెందిన అధికారులకు ఈ పురస్కారాలను అందించారు. ముఖ్యంగా 'ఆపరేషన్ సింధూర్'లో విశేష సేవలందించిన మేజర్ జనరల్ ఎన్.ఎస్. రావు, మేజర్ భరత్, గ్రూప్ కెప్టెన్ పి.ఆర్. ప్రసాద్, కెప్టెన్ టి.ఎన్. సాయికుమార్‌లు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులను ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. ఇదే వేదికపై, సీనియర్ నిర్మాతలు శ్రీమతి ఎన్.ఆర్. అనురాధ, శ్రీ చదలవాడ శ్రీనివాసరావులకు కళావేదిక సంస్థ అందించే ఎన్టీఆర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జీవిత విశేషాలతో కళావేదిక రూపొందించిన 'నట సార్వభౌముడు' ప్రత్యేక సంచికను కూడా అతిథులు ఆవిష్కరించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్టీఆర్ తనయుడు, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ శ్రీ నందమూరి మోహనకృష్ణ మాట్లాడుతూ, అంతటి మహనీయుడికి కుమారుడిగా జన్మించడం తన అదృష్టమని అన్నారు. "ఒక పేద రైతు కుటుంబం నుంచి వచ్చి, అసాధారణ నటుడిగా, ఆపై అద్వితీయ నాయకుడిగా ఎదిగి ముఖ్యమంత్రి కావడం చాలా అరుదైన విషయం," అని ఆయన పేర్కొన్నారు.

ఎన్టీఆర్ నటుడిగా ఉన్నప్పటి నుంచే ప్రజా సేవ పట్ల తపన చూపారని, కరువు, తుఫాను, యుద్ధ సమయాల్లో ప్రజలను ఏకతాటిపై నడిపించి, విరాళాలు సేకరించి ప్రభుత్వానికి అండగా నిలిచారని మోహనకృష్ణ గుర్తు చేసుకున్నారు. "ఈ రోజు మనం మాట్లాడుకుంటున్న అనేక సంక్షేమ పథకాలకు ఆయనే ఆద్యుడు. అలాంటి మహానుభావుడి స్మారకంగా ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించడం, నిజమైన హీరోలైన సైనికాధికారులను సత్కరించడం అభినందనీయం" అంటూ కళావేదిక నిర్వాహకురాలు భువన రాయవరపును ప్రశంసించారు. ఈ కార్యక్రమం ఎన్టీఆర్ బహుముఖ ప్రజ్ఞకు, ఆయన అందించిన స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.



## తెలుగమ్మాయికి అమెరికన్

# మ్యూజిక్ అవార్డు!

నుదుటిన పెద్ద బొట్టు, భారతీయత ఉట్టిపడే ఆహార్యంతో పాటూ అమెరికన్ యాక్సెంట్ తో ర్యాప్ ప్రపంచంలో ఎంతో మంచి క్రేజ్ సంపాదించుకున్న రాజకుమారి అసలు పేరు శ్వేతా రావు ఎల్లాప్రగడ. ఆమె స్టేజ్ ఎక్కిందంటే అక్కడున్న ఆడియన్స్ మొత్తం ఉగ్రూతలూగడం ఖాయం. ఓ వైపు ర్యాప్ తో పాటూ మరోవైపు హిప్ హాప్ తో అదరగొడుతూ షో ను రచ్చ చేస్తూ ఉంటుంది. తాజాగా అమెరికన్ మ్యూజిక్ అవార్డును గెలుచుకున్న రాజకుమారి భారతీయురాలే. అంతేకాదు తాను తెలుగమ్మాయి కూడా. రాజకుమారి అసలు పేరు శ్వేతా రావు. శ్వేత పుట్టకముందే తన పేరెంట్స్ అమెరికాలో సెటిలవడంతో తాను పుట్టి పెరగడం మొత్తం అక్కడే జరిగాయి. చదువు కూడా కాలిఫోర్నియాలోనే. అయితే అమెరికాలో ఉన్నప్పటికీ శ్వేతా ఫ్యామిలీ తెలుగు సంప్రదాయాన్ని వీడలేదు. ఐదేళ్ల వయసు నుంచే శాస్త్రీయ నృత్యంలో భాగంగా కూచిపూడి, భరతనాట్యం, కథక్ నేర్చుకుని దేశవిదేశాల్లో పెర్ఫార్మెన్సులు ఇచ్చింది. అమెరికాలోని హిప్ హాప్ గ్రూప్ ఫ్యూజీ చేసిన ది స్కోర్ ఆల్బమ్ చూసి ఇంట్రెస్ట్ తో తాను కూడా అది నేర్చుకుని 14 ఏళ్లకే హిప్ హాప్ డ్యాన్సర్ గా గుర్తింపు తెచ్చుకుంది. హిప్ హాప్ డ్యాన్సర్ గా కంటిన్యూ అవుతూనే ర్యాపర్ గా సాంగ్స్ రాసి పాడుతుంటే తన ఫ్రెండ్స్ విని ఎంజాయ్ చేస్తూ తనను ది ఇండియన్ ప్రిన్సెస్ అని పిలిచేవారట. దానికి తెలుగు అర్థం రాజకుమారి కాబట్టి, ర్యాపర్ గా మారాక తన పేరును కూడా రాజకుమారిగా మార్చుకుంది శ్వేతారావు. శ్వేతారావు పేరుతో సాంగ్స్ పాడితే ఆడియన్స్ కు ఇంట్రెస్ట్ ఉండదని, ర్యాపర్ రాజకుమారిగా పేరు మార్చుకుని, స్టేజ్ మీద పాట మధ్యలో అమ్మవారి స్టైల్ లో డ్యాన్స్ చేసి పేరుకు తగ్గ ర్యాపర్ గా గుర్తింపు తెచ్చుకుంది. ర్యాపర్ గా మారిన కొన్నాళ్లకే గ్రామీ అవార్డుకు నామినేట్ అవడంతో పాటూ బీఎమ్ఐ పాప్ అవార్డును కూడా అందుకుంది. ఎంటీవీ యూరోపియన్ మ్యూజిక్ అవార్డుకు మూడుసార్లు నామినేట్ అయిన రాజకుమారి గతేడాది ఆర్కేన్ లీగ్ ఆఫ్ లెజెండ్స్ సీజన్2 కోసం పాడిన రెనెగేడ్ సాంగ్ తో రీసెంట్ గా అమెరికన్ మ్యూజిక్ అవార్డును సొంతం చేసుకుంది.

## రేవంత్‌ని కలిసిన వీరమల్లు నిర్మాత



నిర్మాత ఏఎం రత్నం అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరారని, కండిషన్ సీరియస్ గా ఉందని కొన్ని మీడియాల్లో ప్రచారమైంది. హరిహర వీరమల్లు ప్రచారం, రిలీజ్ షెడ్యూళ్లతో బిజీగా ఉన్న ఆయన, కళ్లు తిరిగి పడిపోవడంతో ఆస్పత్రి పాలయ్యారంటూ ఒక సెక్షన్ మీడియాలో ప్రచారమైంది. అయితే ఈ వార్తల్ని ఏఎం రత్నం సోదరుడు ఎ. దయాకర్ రావు ఖండించారు. ఆయన ఆరోగ్యంగా ఉన్నారని, తప్పుడు వార్తలు ప్రచారం చేయొద్దని కోరారు. ఇంతలోనే ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఏ.ఎం రత్నం కలిసారని, టికెట్ రేట్లు సహా పలు అంశాలపై ముఖ్యమంత్రితో మంతనాలు సాగించారని అధికారికంగా చిత్ర నిర్మాణ సంస్థ ప్రకటించింది. రేవంత్ తో రత్నం ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది.

## శ్రీలీల బౌన్స్ బ్యాక్



ధమాకాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన శ్రీలీల ఆ సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ గా మారింది. అప్పటి నుంచి స్టార్ ఛాన్స్ లతో అదరగొట్టేస్తున్న అమ్మడు ప్రతి సినిమాతో తనను అభిమానిస్తున్న ఆడియన్స్ ను సర్ ప్రైజ్ చేస్తూనే వస్తుంది. హీరోయిన్ గా నటించడం అందరు చేస్తారు కానీ హీరోలతో ఈక్వల్ గా డ్యాన్స్ చేసే కథానాయికలు చాలా తక్కువ మంది ఉన్నారు. వారిలో శ్రీలీల పేరు బాగా వినిపిస్తుంది. స్టార్ ఛాన్స్ లు వచ్చాయి కానీ వాటి ఫలితాల వల్ల శ్రీలీల కాస్త వెనకపడింది. గుంటూరు కారం తర్వాత పెద్దగా అవకాశాలు అందుకోని శ్రీలీల నెక్స్ట్ సినిమాల విషయంలో కాస్త జాగ్రత్త వహిస్తుంది. ప్రస్తుతం అమ్మడు మాస్ మహారాజ్ రవితేజతో మాస్ జాతర సినిమా చేస్తుంది. ఈ సినిమాతో మరోసారి ధమాకాని మించిన హిట్ అందుకోవాలని చూస్తుంది అమ్మడు. ఇక నెక్స్ట్ బాలీవుడ్ లో కూడా అక్కడ యువ హీరో కార్తీక్ ఆర్యన్ తో సినిమా చేస్తుంది అమ్మడు. ఆ సినిమా టీజర్ తోనే బీ టౌన్ ఆడియన్స్ కి దగ్గరైంది శ్రీలీల. ఆషికి ఫ్రాంచైజీలో భాగంగా ఆషికి 3 గా వస్తున్న ఈ సినిమా మీద శ్రీలీల కూడా చాలా హోప్స్ పెట్టుకుంది. ఐతే ఈ సినిమాలతో శ్రీలీల తిరిగి బౌన్స్ బ్యాక్ అవ్వాలని చూస్తుంది. తన యాక్టింగ్ టాలెంట్ తో ఇప్పటికే మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల నెక్స్ట్ సినిమాలతో హిట్ ట్రాక్ ఎక్కాలని చూస్తుంది. తెలుగు, హిందీలోనే కాదు తమిళ్ లో కూడా శ్రీలీల శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో నటిస్తుంది. ఆ సినిమా మీద కూడా ఆడియన్స్ లో మంచి బజ్ ఉంది. తప్పకుండా రాబోతున్న ఈ సినిమాలు శ్రీలీలకు మంచి క్రేజ్ తెచ్చేలా ఉన్నాయి. లో ఉండగా ఇక నెక్స్ట్ సినిమాలు కూడా ఆమె కి హిట్ ఇచ్చి ఎంకరేజ్ చేస్తే తప్పకుండా మళ్లీ శ్రీలీల తిరిగి ఫాంలోకి వచ్చే అవకాశం ఉంటుంది. ఒకటి రెండు ఫ్లాపులు పడితే వెనక్కి తగ్గే టైపు తను కాదని ఇప్పటికే ప్రూవ్ చేసిన శ్రీలీల రాబోతున్న సినిమాలకు ఆమెకు అంత మంచిగా కలిసి రావాలని ఆమె ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

## జార్జియాలో 'అఖండ 2'..

టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ, ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీను కాంబోలో తెరకెక్కుతున్న



తాజా చిత్రం 'అఖండ 2'. 'అఖండ'కు సీక్వెల్ 'అఖండ 2-తాండవం' వస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. తాజాగా ఈ సినిమా కీలక షెడ్యూల్ కోసం చిత్రం యూనిట్ జార్జియా వెళ్లింది. అక్కడ సుందరమైన ప్రదేశాలలో సినిమా షూటింగ్ జరగనుంది. ఇందులో భాగంగా బాలయ్యపై భారీ యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణకు మేకర్స్ ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ షెడ్యూల్‌లో విదేశీ ఫైటర్స్ కూడా పాల్గొననున్నారని తెలుస్తోంది. అయితే, జార్జియాలో 'అఖండ 2' షూటింగ్ స్పాట్‌కు సంబంధించిన వీడియో ఒకటి బయటకు రావడంతో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రానికి తమన్ బాణీలు అందిస్తున్నారు. బాలయ్య సరసన సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా... నటుడు ఆది పినిశెట్టి ప్రతినాయకుడి పాత్రలో కనిపించబోతున్నారు. ఈ మూవీని దసరా కానుకగా సెప్టెంబర్ 25న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. కాగా, బాలయ్య, బోయపాటి కాంబోలో 'సింహా','లెజెండ్', 'అఖండ' వంటి హ్యాట్రిక్ హిట్స్ ఉండడంతో 'అఖండ 2'పై భారీ అంచనాలు ఉన్నాయి.